fmpb

# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 14 Issue 11 నవంబర్ 2024

# నమ్మదగిన దేవుడు

## విశ్వసించడానికి ఈ వ్యక్తి ఎవరు?




తన నాసికారంధ్రములలో ప్రాణముకలిగిన నరుని లక్ష్యపెట్టకుము.
వానిని ఏవిషయములో ఎన్నిక చేయవచ్చును? యెషయా 2:22

నేనెంతటివాడను
2 సమూ 7:18




# ప్రథమ పంక్తి

## నిరీక్షణా లంగరు

మనం మన క్రైస్తవ జీవితంలో తరచుగా విశ్వాసం, నమ్మకం, ఆశ లను ఒకే రకంగా అర్థం చేసుకుంటాం. అయితే ఈ విభిన్నమైన మూడు అంశాలను మూడు సాధారణ ఉదాహరణలతో గ్రహించి ఆత్మీయ వెలిగింపు పొందుదాం.

మొదటిది, ఒక గ్రామ చర్చిలోని విశ్వాసుల బృందం వర్షం కోసం ప్రార్థిస్తున్నారని ఊహించుకోండి. వారిలో ఒక చిన్నవాడు మాత్రమే గొడుగును తెచ్చుకున్నాడనుకోండి. ఇది, హెబ్రీ 11:1లో చెప్పబడిన – విశ్వాసమనునది నిరీక్షింపబడు వాటి యొక్క నిజస్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు ఋజువునై యున్నది" అన్నదానికి సూచిక.

రెండవది, ఒక చిన్నారి శిశువును గాలిలోకి పైకి ఎగురవేసినప్పుడు, వాళ్లు కింద పడిపోతామేమో అన్న భయం లేకుండా చిరునవ్వులు చిందిస్తారు. ఇది నమ్మకానికి సాదృశ్యం. కీర్తన 118లో తెలియజేయబడినట్లు – దేవుడు అన్ని సమయాల్లోనూ అన్ని పరిస్థితుల్లోనూ తన పట్ల స్థిరమైన నమ్మకాన్ని కలిగి ఉండాలని ఆశిస్తున్నారు. ధనం, తలాంతులు, అనుభవాలపై విశ్వాసం ఉంచితే మనం చివరకు నిరాశనే పొందుతాం మరియు దేవుని చిత్తం నుండి వైదొలిగిపోతాం.

మూడవది, ప్రతీ రాత్రి మనం నిద్రకై పడకలపైకి చేరినప్పుడు , తెల్లారి తప్పక లేస్తాము అనేటటువంటి పూచీ లేకపోయినా, మరుసటి ఉదయం తప్పక నిద్రలేస్తాం అన్న ఆశతో నిద్రకు ఉపక్రమిస్తాం. ఇది ఆశ లేక నిరీక్షణ. ఈ నెల మనం నమ్మకం గురించి ధ్యానిద్దాం.

తరచుగా మనం– మన జీవితాల్లోని వివిధ సందర్భాలలో – విద్య, ఉద్యోగం, వివాహం వంటి విషయాలను గురించి అనేకుల నుండి సలహాలు మరియు ఆమోదాలు కోరుకుంటాం. అయితే, అన్నిటికంటే ముఖ్యంగా దేవునిపై నమ్మకం కలిగి ఉండాలనీ మనం తప్పక గుర్తుంచుకోవాలి. కీర్తనాకారుడు కీర్తన 144:4లో – "నరులు వట్టి ఊపిరిని పోలియున్నారు, వారి దినములు దాటుపోవు నీడవలె నున్నవి" అని అంటాడు. అలాగే యెషయా 2:22 లో "తన నాసికా రంధ్రములలో ప్రాణము కలిగిన నరుని లక్షపెట్టకుము. వానిని ఏ విషయంలో ఎన్నిక చేయవచ్చును" అని మానవుల గురించి సంబోధిస్తాడు.

ఎప్పుడైతే మనం దేవుని పై మాత్రమే మన నమ్మకాన్ని ఉంచుతామో అప్పుడు మనం స్థిరులంగా, సిగ్గు పొందనవసరం లేనివారిగా, మన రోజువారి జీవిత నావని నడిపించుకోగలం.

"యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలుసుకొనుడి. ఆయనను ఆశ్రయించు నరుడు ధన్యుడు" అని, మరియు నీ మార్గమును యెహోవాకు అప్పగింపుము. నీవు ఆయనను నమ్ముకొనుము, ఆయన నీ కార్యము నెరవేర్చును". కీర్తన 37:5. దావీదు దేవునిపై ఉండవలసిన నమ్మిక గురించి కీర్తనలలో తెలియజేశాడు. అలాగే 2 రాజులు 18:5 లో హిజ్కియా గురించి "అతడు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా యందు విశ్వాసముంచినవాడు అతని తరువాత వచ్చిన యూదా రాజులలోనూ అతని పూర్వీకులైన రాజులలోనూ అతనితో సమమైనవాడు ఒకడును లేడు" అని వ్రాయబడి ఉంది.

ఎప్పుడైతే మనం మన ప్రభువు, మన జీవిత నావకు లంగరుయైన యేసుక్రీస్తు నందు విశ్వాసం ఉంచుతామో, అప్పుడు మన జీవితం శాంతి సమాధానాలతో కొనసాగుతుంది. ఆ విధంగా దేవుని నమ్ముటకు, మన జీవితం శాంతి సమాధానాలతో కొనసాగుటకు దేవుడు మనకు సహాయం చేయును గాక!

**– మెర్సీ సెల్విన్,** సమాచార విభాగం

నీ స్వబుద్ధిని ఆధారము చేసికొనక నీ పూర్ణహృదయముతో యెహోవాయందు నమ్మకముంచుము. నీ ప్రవర్తన అంతటియందు ఆయన అధికారమునకు ఒప్పుకొనుము. అప్పుడు ఆయన నీ త్రోవలను సరాళము చేయును.
సామె 3:5,6

దేవుడు నిన్ను అంచు చివరకు నెడుతున్నప్పుడు, నువ్వు ఆయన్ని పూర్తిగా నమ్మాలి. ఆ పరిస్థితుల్లో ఆయన నిన్ను కింద పడకుండా పట్టుకుంటారు లేక ఎలా ఎగరాలో నేర్పిస్తారు.- అజ్ఞాత రచయిత

మనుష్యులను నమ్ముకొనుటకంటె యెహోవాను ఆశ్రయించుట మేలు. రాజులను నమ్ముకొనుటకంటె యెహోవాను ఆశ్రయించుట మేలు.
కీర్తన 118:8-9.

దేవుని వద్ద- నీ బాధకి ఒక ఉద్దేశం, నీ ప్రయాసకి ఒక కారణం, నీ విశ్వాసానికి తగిన బహుమానం ఉంటాయి. ఆయన పై నమ్మకాన్ని విడువవద్దు. - అజ్ఞాత రచయిత


## FRIENDS FOCUS

### Our Vision:

స్నేహితుల సార్వత్రిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

### Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

For remarks, recommendations and requests
feedbackfmpb@fmpb.org

FRIENDS FOCUS

*A monthly blossom of FMPB*

*Publisher & Editor*
**S. John Berlin**

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur, Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb

# ప్రధాన కార్యదర్శి కలం నుండి...



సువార్త అందని భారతీయులకు సువార్త అందించే మిషన్‌లో నా తోటి భాగస్వాములైన మీ అందరికీ వందనములు.

ఎఫెసీ పత్రిక 6:7 లో– "మనుష్యులకు చేసినట్టు కాక ప్రభువునకు చేసినట్టే ఇష్టపూర్వకంగా సేవ చేయుడి" వాక్యం ద్వారా పరిశుద్ధాత్మ దేవుడు నా హృదయంతో చాలా స్థిరస్వరంతో మాట్లాడారు. మనం చేసే ఏ పనైనా హృదయపూర్వకంగా, ప్రభువుకు చేసినట్లే చేయాలన్నదే ఇక్కడి ఉత్తరువు. ఈ పనులలో సామాజిక, ఆత్మీయ పనులు అనే భేదమేమీ లేదు. మనం చేసే అన్ని పనులలోను ఈ సత్యాన్ని పాటించాలి. ఎందుకంటే, మనం చేసే ప్రతీ పనీ దేవుని కొరకు, దేవుని నామ మహిమార్థమే చేయాలి కాబట్టి. మరియు 10వ వచనంలో – "తుదకు ప్రభువు యొక్క మహా శక్తిని బట్టి ఆయనయందు బలవంతులై యుండుడి" అని కూడా చెప్పబడింది. విశ్వాసులతో ప్రభువు తన ఘన మహాశక్తి యందు బలవంతులుగా ఉండాలని బోధిస్తున్నాడు. దేవుని శక్తి కంటే బలమైన మరే శక్తీ లేదు. తద్వారా క్రీస్తులో ఉన్నవారు ఈ శక్తి వలన ఎంతో భద్రత కలిగి ఉంటారు అని ఈ వాక్యం తెలియజేస్తుంది. ఆ తర్వాత వచనాల్లో బల వంతులుగా ఉండటానికి అవసరమైన సర్వాంగ కవచం గురించి పౌలు వ్రాస్తాడు. మనం చేసే సమస్త పనులు దేవుని కొరకే చేయాలి, అలా చేయుటకు ప్రభువు తన కృపను అనుగ్రహించును గాక! అలాగే ఆ సర్వాంగ కవచాన్ని ధరించి ప్రభువులో బలవంతులుగా ఉండటానికి ఆయన తన కృపను విస్తరించును గాక!

### తిరునల్వేలి కార్యాలయ భవన ప్రతిష్ఠ

సెప్టెంబర్ 18 వ తారీఖున శ్రీమతి మణి చెల్లయ్య గారు ఎఫ్ఎంపిబి కి బహుమానంగా ఇచ్చిన స్థలంలో ఒక క్రొత్త కార్యాలయం మరియు సిబ్బంది వసతి భవనాన్ని, ఆనంద భవన్ అనే పేరుతో, పలువురు ఎఫ్ఎంపిబి నాయకులు, సభ్యుల సమక్షంలో దైవ మహిమార్థం ప్రతిష్ఠించడం జరిగింది. మన పాత భవనం ఎంతో దయనీయ స్థితిలో ఉన్న పరి స్థితుల్లో ఈ కొత్త భవనాన్ని నిర్మించవలసి వచ్చింది. ఈ భవన నిర్మాణాన్ని రికార్డు సమయంలో పూర్తి చేయుటకు, శారీరక మరియు ఇతర విధాలుగా సహాయ సహకారాలు అందించిన తిరునల్వేలి నాయకులందరూ అభినందనీయులు.

### 219వ కార్యనిర్వాహ కమిటీ వారి భేటీ

సెప్టెంబర్ 21న, చెన్నైలో 219వ కార్య నిర్వహణా కమిటీ వారి భేటీ జరిగింది. 2023-2024 ఆర్థిక సంవత్సర చివరి దస్త్రాల ను సర్వసభ్య సమావేశ సభ్యులందరికీ తెలియజేయడానికి ఈ సదస్సు ఎంతగానో ఉపయోగపడునట్లు దేవుడు సహాయం చేశారు.

### సర్వసభ్య సమావేశం 2024

2024 సంవత్సర సర్వసభ్య సమావేశం సెప్టెంబర్ 22వ తారీఖున నిర్వహించబడింది. ఈ సమావేశంలో కమిటీ వారు, క్రొత్త ఉపాధ్యక్షులు, కోశాధికారి, కార్యనిర్వాహ కమిటీ సభ్యులను నియమించడం జరిగింది మరియు అనేక ఇతర నిర్ణయాలనూ ఆమోదించడం జరిగింది. దేవుడు తన జ్ఞానం, చిత్తంలో ముందుండి నడిపించారు.

### డివిజన్ స్థాయి కార్యదర్శుల భేటీ

అన్ని విభాగాల డివిజన్ స్థాయి కార్యదర్శులందరూ చెన్నై నగరంలో 2 రోజుల ఉపవాస ప్రార్థన మరియు 2 రోజుల ప్రణాళికా సదస్సు కొరకు కూడి వచ్చారు. దేవుడు ఈ ప్రార్థన, ప్రణాళిక కూడికలను తన అపరిమితమైన కృపతో ఆశీర్వదించారు.

### ఎన్ఐఎంలో సిసిసి శిక్షణ

మన జాతీయ శిక్షణ కేంద్రంలో సీనియర్ శిక్షణార్థులకు క్రాస్ కల్చరల్ కమ్యూనికేషన్ (మిశ్రమ సంస్కృతుల ఉత్తర ప్రత్యుత్తర) శిక్షణను నేను నిర్వహించడం జరిగింది. ఎంతో నిబద్ధత కలిగిన ఆ మిషనరీల్ని అనుగ్రహించినందుకు దేవుని స్తుతిస్తున్నాను.

### 13వ కర్ణాటక రాష్ట్ర సదస్సు

అక్టోబర్ 11-13 తేదిలలో బెంగళూరు నందు 13వ కర్ణాటక రాష్ట్ర సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని బెంగుళూరులోని ఎఫ్ఎంపిబి నాయకులు, మిషనరీలు ఎంతో అద్భుతంగా నిర్వహించారు. ఈ కూడికలో 827 మంది పాల్గొనగా, నేను ఈ కూడిక ప్రారంభోత్సవ

కార్యక్రమంలో పాల్గొన్నాను.

### పూణేలో మొబిలైజేషన్ కూడికలు

అక్టోబర్ 12, 13 తేదిలలో పూణే ఎఫ్ఎంపిబి నాయకులు, మిషనరీల ద్వారా నిర్వహించబడిన మొబిలైజేషన్ కూడికలలో పాల్గొనే అవకాశం దేవుడు నాకు కలిగించారు. 12వ తేదిన ఎఫ్ఎంపిబి కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం, ఆ తరువాత ఎఫ్ఎంపిబి నాయకుల ప్రార్థనా కూడిక నిర్వహించబడింది. 13వ తేదిన నేను 3 వేర్వేరు సంఘాలలో దైవ వర్తమానాన్ని అందించాను. పూణే మొబిలైజేషన్ బృందం వారు నిర్వహించిన ఈ కూడికలు ఎంతో ప్రభావవంతంగా నిర్వహించబడి, దైవ ఆశీర్వాదభరితమయ్యాయి .

### హుబ్లీ ప్రాంత సిల్వర్ జూబ్లీ కూడికలు

ఎఫ్ఎంపిబివారు హుబ్లీలో ప్రాంతంలో తమ పరిచర్యను ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా అక్కడి మిషనరీలు, విశ్వాసులు కర్ణాటక రాష్ట్ర గడగ్ జిల్లాలో అక్టోబర్ 17 తేదిన, ఒకరోజు ప్రార్థనా కూడికని నిర్వహించారు. ఈ కూడిక ఎంతో చక్కగా నిర్వహించబడి దేవుని విశ్వసనీయతను బట్టి ఆయనకు కృతజ్ఞతలు చెల్లించే దినంగా నిర్వహించబడింది.

**నవంబర్ నెలలో నిర్వహించబడబోయే వివిధ కార్యక్ర మాలకు మీ ప్రార్థనలను కోరుచున్నాం.**

### హర్యాణా, ఉత్తరాఖండ్ ల సందర్శన

నవంబరు మొదటి వారంలో, నేను హర్యాణా, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో పరిచర్య చేస్తున్న మిషనరీలను సంద ర్శించబోతున్నాను.

### కార్యాలయ అధికారుల ప్రతిష్ఠాపన

నవంబర్ 9 వ తారీఖున పాత కార్యాలయ అధికారుల వీడ్కోలు, కొత్త కార్యాలయ అధికారుల స్వాగత కార్యక్రమం, కేంద్ర కార్యాలయంలో నిర్వహించబడబోతోంది.

హైదరాబాదులో ఎన్ఎంఐ వారి సదస్సు

నవంబర్ 13-15 తేదిలలో హైదరాబాద్ నందు జాతీయ మిషను సమాలోచన వారి ప్రార్థనా కూడిక ఉండబోతోంది.

### పరిచర్యా కౌన్సిల్

ఎఫ్ఎంపిబి పరిచర్యా మండలి వారి ప్రార్థనా కూడిక నవంబర్ 20-22 తేదిలలో నిర్వహించబడబోతుంది. ఈ కూడికకు అన్ని జోనుల కార్యదర్శులు మరియు ఆ పై స్థాయి సభ్యులు హాజరు కాబోతున్నారు.

### ఫీల్డు స్థాయి జోనల్ కార్యదర్శుల కూడిక

నవంబర్ 25,26 తేదిలలో ఫీల్డు స్థాయి ప్రాదేశిక కార్యదర్శుల ప్రార్థనా సమావేశాన్ని ఫీల్డు ప్రధాన కార్యదర్శిగారు నిర్వహించబోతుండగా ఆ కార్యక్రమానికి నేనూ హాజరవ్వబోతున్నాను.

### పదవీ విరమణ చేయనున్న అధ్యక్షులు, ఉపాధ్యక్షులు గారికి ఎఫ్ఎంపిబి వారి కృతజ్ఞతాభివందనాలు

ఎఫ్ఎంపిబి అధ్యక్ష, ఉపాధ్యక్షలుగా 6 సంవత్సరాలు అంటే రెండు దఫాలుగా పరిచర్య చేసిన శ్రీ రెజినాల్డ్, శ్రీ జేమ్స్ ధర్మబాలన్ గార్ల పరిచర్యా అనుభవాన్ని వినియోగించుకున్నందుకు ఎఫ్ఎఎఫ్ఎంపిబి ఆధిక్యతను అనుభవించింది. వీరి పదవీ కాలం 2024 అక్టోబర్ 31 తో ముగుస్తుంది. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల మధ్య మన పరిచర్యని చక్కగా నడిపించిన ఈ నాయకులకు మన మిషనరీలు, సహకారులు మరియు సిబ్బంది యొక్క హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. వారి కి దేవుడు మంచి ఆయురారోగ్యాలను ఇస్తూ ఎఫ్ఎంపిబి పరిచర్యలో ముందుకు కొనసాగేందుకు సహాయ పడగలరని ఆశిస్తున్నాం.

### ఎఫ్ఎంపిబి కార్యాలయ నూతన కార్యవర్గానికి స్వాగత సుమాంజలి

ఎఫ్ఎంపిబి సర్వసభ్య సంఘం వారు నూతన అధ్యక్షుల ుగా- శ్రీ జాన్ శామ్యూల్ గారిని, ఉపాధ్యక్షులుగా శ్రీ జే శ్యామ్ పొన్నయ్య గార్లను 2024 నవంబర్ 1 నుండి 3 సంవత్సరాల పదవీ కాలానికి నియమించడం జరిగింది. అలాగే ఎఫ్ఎంపిబి కార్యదర్శిగా శ్రీ ఎల్ నెల్సన్ గారు తమ మొదటి దఫా పదవీ కాలాన్ని పూర్తిచేసుకుని, రెండవ దఫా కు కూడా ఎంపికయ్యారు. వీరందరూ మన సంస్థలో వివిధ స్థాయిలలో పరిచర్య చేస్తూ, ఎంతో కాలంగా మన ప్రార్థనా బృంద నాయకులుగా ఉంటున్నారు. మన పరిచర్య సహకారులు, మిషనరీలు, కార్యదర్శులు దేవుడు మన పరిచర్యలో సేవ చేయడానికి ఆయా వ్యక్తులకు ఇచ్చిన బాధ్యతలను బట్టి సంతోషిస్తూ, వారిని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాం. మరియు దేవుడు మన సంస్థకి ఇచ్చిన దర్శన నెరవేర్పుకై వీరు కూడా ఎంతో సహకరించగలరని ఆశిస్తున్నాం. పదవీ విరమణ చేసిన కార్యాలయ కార్యవర్గానికీ, బాధ్యతలు చేపడుతున్న నూతన కార్యవర్గ కార్యవర్గానికీ మీ ప్రార్థనల అవసరం ఎంతో ఉంది.

**నూతన కార్యనిర్వాహక కమిటీ వారికి ఎఫ్ఎంపిబి స్వాగత సుమాంజలి**

2024 అక్టోబర్ 26వ తేది నాటికి కార్యనిర్వహణా కమిటీ వారి పదవీకాలం ముగియడంతో, రానున్న 3 సంవత్సరాల కోసం సర్వసభ్య సంఘం వారు నూతన కార్యనిర్వాహక కమిటీ వారిని నియమించడం జరిగింది. గత 3 సంవత్సరాలు పాటు సేవ చేసిన కార్యనిర్వాహక కమిటీ వారి కి ఎఫ్ఎంపిబి కృతజ్ఞతలు తెలియజేస్తూ, కొత్తగా బాధ్యతలు స్వీకరించబోతున్న కార్యనిర్వాహ కమిటీ వారికి స్వాగత సుమాంజలి తెలియజేస్తోంది. ఈ కొత్త కార్యనిర్వాహ కమిటీ సభ్యులందరి కొరకు దయతో ప్రార్థించగలరు.

కార్యాలయం నూతన అధికార వర్గం, కమిటీల సభ్యుల కొరకు మీరు ఎంతగానో ప్రార్థించారని తలుస్తూ మీ అందరి కీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. కార్యాలయ అధికార వర్గ సభ్యులకు కొరకు కార్యనిర్వాహక కమిటీ సభ్యులకు, 50 మంది నూతన సర్వసభ్య సభ్యులకు మీ అందరి నిరంతర ప్రార్థనల అవసరత ఉంది. మనందరి ఐక్య ప్రార్థన, సహాయ సహకారాలతో మిషను పరిచర్యలో స్థిరంగా కొనసాగుతున్నాం. మీ అందరిని కూడా మా ప్రార్థనలో జ్ఞాపకం చేసుకుంటూ ఉన్నాం.

దేవుని పరిచర్యలో మీ సహ పరిచారకుడు



**రెవ. జాన్ బెర్లిన్ ఎస్**



# నమ్మదగిన దేవుడు

జీవితంలోని పలు విషయాల్లో మనం దేవునిపై కాక వ్యక్తుల పై నమ్మకం ఉంచినప్పుడు ఎంతో నష్టాన్ని చవిచూస్తూ ఉంటాం. జీవితాంతం వరకు మనతో ఉంటామని వాగ్దానం చేసిన వ్యక్తులు మాయమైపోతుంటారు. మన పరిచర్యలో అంతంవరకూ కొనసాగుతామన్నవారు విడిచి వెళ్లిపోతూ ఉంటారు. ఎంతైనా వారు నరమాత్రులే కదా!

యెషయా 2:22- అంతలోనే మాయమయ్యే నరునిపై లక్ష్యాన్ని ఉంచకూడదని, ఎందుకంటే, వారి నాసికా రంధ్రాలలోనే ప్రాణం ఉంటుందని తెలియజేస్తుంది. దేవుడు ఇశ్రాయేలీయులను నడిపించే రాజుగా ఉన్నప్పటికీ, వారు తమకై ఒక మానవ రాజు కావాలని కోరుకున్నారు. తత్ఫలితంగా ఆ తర్వాత రోజుల్లో వారు ఎన్నో విపరీత పరిస్థితుల్ని ఎదుర్కోవాల్సి వచ్చింది. ఇది మన నమ్మకాన్ని అపస్థానంలో ఉంచకూడదు అనడానికి ఒక హెచ్చరికగా నిలుస్తుంది.

లేఖనాల్లో అనేక మంది వ్యక్తులు తమ నమ్మకాన్ని దేవునిపై కాక వ్యక్తులపై ఉంచడాన్ని మనం చూడగలం. ఉదాహరణకు యోసేపు చెరసాలలో ఉంచబడినప్పుడు, అతను తన

**నరుని కంటే మిన్నగా దేవుని నమ్ముట**

తరచుగా, జీవితాన్ని ప్రయాణంతో పోలుస్తూ ఉంటాం. ప్రయాణానికి సిద్ధపడేటప్పుడు మనం ఎప్పుడూ మనం ప్రయాణించే వాహన పనితనాన్ని పరీక్షించం. ఆన్లైన్లో బుకింగ్ చేసే విషయంలోనో, మరి ఏ పనిలోనైనా ఆ పని జరిగే విధానాన్ని నమ్ముతూ ఉంటాం.తరచుగా మనం వాహనాన్ని నడిపే వ్యక్తిపైనో, వాహనం పైనో కాక దేవునిపైనే మన నమ్మకాన్ని నిలిపి ఉంచుతాం.అయితే,

నమ్మకాన్ని దేవునిపై కాక ఫరో పానదాయక అధిపతి పై ఉంచాడు (ఆది 40:14). యోసేపు నుండి సహాయాన్ని పొందినప్పటికీ, ఆ పానదాయక అధిపతి అతన్ని మరిచిపోయాడు (ఆది 40:23). ఈ రోజుల్లో కూడా మనం తరచుగా దేవునిపై నమ్మకత్వాన్ని ఉంచి పోషణ- భద్రతని అనుభవించక, వ్యక్తులపై నమ్మకాన్ని ఉంచుతూ ఉంటాం. దేవుడైతే నరులవలె కాక, మనల్ని ఎన్నటికీ మరచిపోనివాడిగా ఉంటున్నారు. కాబట్టి మనం మన సంపూర్ణ నమ్మకత్వాన్ని క్రీస్తు యేసు పైనే ఉంచాలి.

## అపనమ్మక వ్యక్తి గుణాలు

లేఖనాలు మానవశక్తి పై (కీర్తన 20:7) సైనిక శక్తిపై (కీర్తన 44:6) మానవ మేధస్సుపై (సామె 3:5) ధనంపై (సామె11:28) ఆధారపడకూడదని మనల్ని హెచ్చరిస్తోంది. సామెతలు 28:26 - "తన మనస్సును నమ్ముకున్నవాడు బుద్ధిహీనుడు" అని తెలియజేస్తుంది. అటువంటి వ్యక్తులు చివరికి నిరాశనే చవిచూస్తారు.

## నరుని నమ్ముట హానికరం

నరులను ఆశ్రయించి శరీరులను తన కాధారముగా చేసికొనుచు తన హృదయమును యెహోవా మీద నుండి తొలగించుకొనువాడు శాపగ్రస్తుడు. వాడు ఎడారిలోని అరుహా వృక్షము వలె ఉండును. మేలు వచ్చినప్పుడు అది వానికి కనబడదు. వాడు అడవిలో కాలిన నేల యందును నిర్జనమైన చవిటి భూమి యందును నివసించును. యెహోవాను నమ్ముకున్నవాడు ధన్యుడు. యెహోవా వారికి ఆశ్రయము అని యిర్మియా 17:5-6 వచనాలు ప్రకటిస్తున్నాయి. యోసేపు తన వ్యక్తిగత జీవితంలో పరిశుద్ధతని కలిగి ఉన్నప్పటికీ, పానదాయక అధిపతి పై ఆధారపడినప్పుడు అతడు నిరాశనే ఎదుర్కోవాల్సి వచ్చింది. ఏది ఏమైనప్పటికీ, దేవుని సమయం వచ్చినప్పుడు అతడు విడిపించబడ్డాడు, ఉన్నతమైన స్థానానికి ఎక్కించబడ్డాడు.

## దేవుని ప్రేమ నమ్మదగినది

దానియేలు స్థిరమైన ప్రార్థనా యోధుడు, విశ్వసనీయత విషయంలో ఉదాహరణగా నిలిచాడు. సింహాల బోనులో త్రోయబడినప్పుడు అతడు తన సంపూర్ణ విశ్వాసాన్ని దేవుని పైనే ఉంచాడు. కాబట్టే అతనికి ఏ హానీ కలగలేదు (దాని 6:23). యెషయా ఇచ్చిన హెచ్చరికను అనుసరిస్తూ, మనం నరమాత్రులని నమ్మటాన్ని మానివేయాలి. నిరంతరం మారిపోయే ఈ లోకం పై, పరిస్థితులను బట్టి మారిపోయే మన చుట్టూ ఉన్న వ్యక్తులపై నమ్మకం ఉంచడం కంటే, ఎన్నటికీ మారని, నమ్మదగిన దేవునిపై అన్ని పరిస్థితుల్లోనూ నమ్మకాన్ని ఉంచుదాం.

## నమ్మినవారు ఆశీర్వాద పాత్రులు

యెహోవాను నమ్ముకొనిన వాడు ధన్యుడు యెహోవా వానికి ఆశ్రయముగా ఉండును. వాడు జలముల యొద్ద నాటబడిన చెట్టు వలె నుండును. అది కాలువలను దాని వేళ్ళు తన్నును వెట్ట కలిగినను దానికి భయపడదు (సమస్యలు వస్తాయి కానీ అవి దేవుని అదుపులో ఉంటాయి కాబట్టి భయపడాల్సిన అవసరం లేదు). దాని ఆకు పచ్చగా నుండును వర్షం లేని సంవత్సరమున చింతనొందదు కాపుమానదు అని యిర్మియా 17:7,8 వచనాలు తెలియజేస్తాయి. నా హృదయము ఆయన యందు నమ్మకముంచెను గనుక నాకు సహాయం కలిగెను (కీర్తన 28:7). నేనైతే దేవుని మందిరంలో పచ్చని ఒలీవ చెట్టు వలె ఉన్నాను (కీర్తన 52:8). ఊరకుండి నమ్ముకొనుట వలన మీకు బలము కలుగును (యెషయా 30:15). ఆయనయందు విశ్వాసముంచువాడు సిగ్గుపరచబడడు (రోమా 9:33). ఈ వచనాలన్నీ ప్రభువు నందు విశ్వాసం ద్వారా కలిగే ఆశీర్వాదాల ప్రవాహాన్ని తెలియజేస్తున్నాయి.

దైవ రాజ్య నిర్మాణంలో నిమగ్నమైన మనందరికీ, శక్తి చేతనైనను బలము చేతనైననుకాక నా ఆత్మ చేతనే ఇది జరిగిందని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చెను అని జెకర్యా మనకి జ్ఞాపకం చేస్తూ ఉంటాడు (జెకర్యా 4:6). ఇక్కడ తెలియజేయబడిన శక్తి- మానవ శక్తి, మృగముల శక్తి, దేవదతుల శక్తి. అలాగే ఇక్కడ తెలియజేయబడిన శక్తి- సైనిక, ధన, మెళకువల శక్తి. కాబట్టి ఆయన మాటలుయందు, ఆయన క్రియలయందు, ఆయన సమయమునందు మాత్రమే మనం మన నమ్మకాన్ని ఉంచాలి. మన కుటుంబాల్లో, మనం పరిచర్యలో ఎదురయ్యే అనేక పరిస్థితులు సానుకూలంగా ఉండకపోవచ్చు. అయితే మనం మన నమ్మకాన్ని ఆయనపై ఉంచినప్పుడు, మనం మన ప్రయత్నాలలో తప్పిపోము. సర్వశక్తివంతుడైన ఇశ్రాయేలు దేవుడు మన ప్రయాణంలో మనల్ని నడిపిస్తూ, మనకు విజయాన్ని చేకూర్చును గాక! క్రీస్తే మనకు నమ్మదగిన లంగరుగా ఉండును గాక! ఆమెన్

**మెర్సీ సెల్విన్**
సమాచార విభాగం.

# పథ నిర్దేశకులు



## ఫ్రెడరిక్ విలియం సావిడ్జ్

ఫ్రెడరిక్ విలియం సావిడ్జ్ గారు ఇంగ్లాండ్ దేశ, కేంబ్రిడ్జి షైర్ తాలూకాలోని స్రెట్హ్యామ్ అనే చిన్న గ్రామంలో 1862 లో జన్మించారు. వీరు, బాప్టిస్ట్ కుటుంబానికి చెందిన బ్రిగ్స్ సావిడ్జ్ -సారా దంపతలుకు నాలుగవ సంతానంగా జన్మించారు. సావిడ్జ్ గారు ఇంగ్లీష్ క్రిస్టియన్ మిషనరీ సంస్థకు ఈశాన్య భారతదేశ పథనిర్దేశక మిషనరీగా పరిచర్య చేశారు. వీరు బిఏ, పీహెచ్డీ పట్టాలు కలిగి లండనులో ఒక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ ఉండేవారు. అక్కడే ఆయన భవిష్యత్తులో తన మిషను సహభాగస్వాముడుగా ఉండబోతున్న జేమ్స్ హెర్బర్ట్ లోరైన్ గారిని కలుసుకున్నారు లండన్ లోని హై గేట్ రోడ్డు బాప్టిస్ట్ చర్చి సంఘానికి వెళుతూ ఉండే వీరిద్దరూ, అనతి కాలంలోనే మంచి స్నేహితులయ్యారు. 1891 అక్టోబర్ నెలలో సావిడ్జ్ గారు ఆర్థింగ్టన్ అబోరిగయిన్స్ మిషను వారి ద్వారా భారత దేశంలో పరిచర్య చేయడానికై నియతులయ్యారు. దాంతో ఆయన తన ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి, ఇంగ్లాండ్ నుండి బయలుదేరి నవంబరులో కలకత్తా ను చేరుకున్నారు. అప్పటికే లోరైన గారు న్యూజిలాండ్ బాప్టిస్టులు ద్వారా బ్రహ్మన్ బరియగా నాడు పిలవబడే నేటి బంగ్లాదేశ్‌లో ప్రాంతంలో సువార్త పరిచర్య ప్రారంభించారు. లోరైన్ గారు 1890 జనవరి 1 నాటికే భారతదేశం చేరుకుని ఉన్నారు.

### భారతదేశంలో పరిచర్య

ఆర్థింగ్టన్ మిషను వారి ప్రణాళిక ప్రకారం సావిడ్జ్, లోరైన్ గార్లు త్రిపురలో పరిచర్య చేయవలసి ఉంది. అయితే అక్కడి మహారాజా గారి నుండి వీరు వ్యతిరేకతను చవిచూడవలసి వచ్చింది. దానితో వారు చిట్టగాంగ్ ను చేరుకున్నారు. అక్కడ కొంతకాలం నివసించిన తర్వాత, వీరు లుషాయ్ కొండ ప్రాంతాల్లో ప్రవేశించడానికి అనుమతి కోరారు. ఎందుకంటే, ఆ కొండ ప్రాంతాలు మహారాజాగారి ఆధీనంలో కాక ఆటవిక తెగల నాయకుల ఆధీనంలో ఉండేవి. అయితే వారు కూడా అనుమతి నిరాకరించారు, అయితే వారికి కసాలాంగ్ గ్రామంలోనికి అనుమతి లభించింది. ఆ ప్రాంతంలో తీవ్ర ఆహార కొరత, భయంకరమైన అంటువ్యాధులు ప్రబలిపోతూ ఉండేది. ఇద్దరు మిషనరీలూ ఒక నెలరోజుల పాటు తీవ్ర ఆకలితో తమ జీవితాన్ని అక్కడే గడిపారు. అక్కడే వీరికి తీవ్రమైన అతిసార వ్యాధి సోకింది. ఆ ప్రాంతంలో నివసిస్తున్నప్పుడు అక్కడి రంగమతి కమిషనర్ గారు వీరి స్వరక్షణార్థం వీళ్లకు రైఫిళ్లు ఇవ్వడం జరిగింది. అయితే వీరికి అడవి జంతువులను చంపడం కూడా చేతకాదు. అక్కడ ఉన్న ఒక వైద్యుడి సలహా మేరకు వీరు తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి డార్జిలింగ్‌కు వెళ్లారు. ఆ డాక్టరయితే వాళ్లనీ ఇంగ్లాండ్ దేశానికి తిరిగి వెళ్ళమని చెప్పారు, కానీ వీరు భారతదేశాన్ని వీడడానికి ససేమిరా ఒప్పుకోలేదు. ఆ తర్వాత మీరు అస్సాంలోని సిల్చార్ కు చేరుకుని అక్కడ 1893 వరకు నివసించారు. ఆ కాలంలో అక్కడకి సందర్శనకు వచ్చే మిజో ప్రాంత వాసుల ద్వారా వారి భాషను నేర్చుకోవడం ప్రారంభించారు.

తర్వాత కాలంలో అనగా, 1893 డిసెంబర్ 26 (బాక్సింగ్ డే రోజు) న వీరికి మిజోరాంలో ప్రవేశించేందుకు అనుమతి లభించడంతో, వీరు ట్లావంగ్ నదిలో పడవ ప్రయాణం చేసి మిజోరం రాజధానియైన ఐజ్వాల్ ని, 1894 జనవరి 11న చేరుకున్నారు. నేటికీ మిజోరం రాష్ట్రంలో దాన్ని "మిషనరీ డే" గా వ్యవహరిస్తూ ప్రభుత్వ సెలవు దినంగా జరుపుకుంటూరు. మిజోరం రాష్ట్రం వారు మొట్టమొదటిసారిగా విదేశీయుల్ని సావిడ్జ్, లోరైన్ రూపంలోనే చూడడం జరిగింది. అధికారికంగా వీరికి అనుమతి లేకపోవడంతో వీరికి వారు "సప్ వక్వాయ్ (వగబాండ్ సాహిబ్స్)" అనే మారు పేర్లు పెట్టారు. అలాగే వీరిని గౌరవంతో "జోసప్" అనగా మిజో సాహెబ్ లేక "గౌరవనీయమైన అయ్యగారు" అని కూడా పిలుచుకునేవారు. మిజో రాష్ట్ర ప్రజలు సావిడ్జ్ గారిని "సప్ ఉప" అనగా పెద్ద సాహెబ్ గారు అని, లోరైన్ గారిని "పుబువాంగ"- తెల్ల దొరగారు అని ఆయన తెల్లని శరీర రంగు కారణంగా పిలిచేవారు.

అక్కడ ఈ మిషనరీలిద్దరూ రోమన్ అక్షరమాలను అనుసరిస్తూ మిజో అక్షరమాలను తయారు చేయడం ప్రారంభించారు. ఆ తరువాత రెండున్నర నెలలకు 1894 ఏప్రిల్ 1వ తారీఖున సావిడ్జ్ గారు అక్కడ మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించారు. ఆ పాఠశాలలో నాడు కేవలం సువాక, థంగ్పుంగ అనే ఇద్దరు విద్యార్థులు మాత్రమే చేరారు. 1895 అక్టోబర్ 22వ తారీఖున మిజో భాషలో మొట్టమొదటి పుస్తకం ముద్రణ జరిగింది. సావిడ్జ్ గారు లోరైన్ గార్లు లూకా, యోహాను సువార్తలతో పాటు అపోస్తులుల కార్యాలను కూడా అనువదించి ముద్రించారు. అలాగే వారు 1898లో, 'ఏ గ్రామర్ అండ్ డిక్షనరీ ఆఫ్ ద లుషాయ్ లాంగ్వేజ్' అనే పుస్తకాన్ని కూడా ముద్రించారు. ఆ తర్వాత కాలంలో అదే మిజో భాషకు మూలాధారం అయ్యింది.

ఆర్థింగ్టన్ మిషన్ వారు తమ మిషనరీలు సరికొత్త ప్రాంతాలను చేరుకోవాలనే ఉద్దేశ్యంతో మిజోరం పరిచర్యను వెల్ష్ మిషను వారికి అప్పగించడం జరిగింది. దానితో 1897 డిసెంబర్ 31న సావిడ్జ్, లోరైన్ గార్లు మిజోరంని విడిచి ఇంగ్లాండ్ చేరుకున్నారు. అయితే వాళ్లు ఇంగ్లాండ్‌లో ఎక్కువ కాలం ఉండలేదు, కొద్దిపాటి వైద్య విద్యను నేర్చుకుని వెనువెంటనే అస్సాం రాష్ట్ర పథనిర్దేశక మిషనరీలుగా తిరిగి వచ్చారు. వారు నేటి అరుణాచల్ ప్రదేశ్ లో ఉన్న నాటి అస్సాం రాష్ట్ర సద్యలో అబోర్, మిరి తెగల వారి మధ్య పరిచర్య చేశారు. అక్కడి వారి కోసం వారి స్థానిక భాషలో సువార్తలను సిద్ధం చేసి, వారి కోసం ఒక డిక్షనరీని కూడా వెలువరించారు. 1903 మార్చి 13న సావిడ్జ్, లోరైన్ గార్లు లుంగ్లై కి చేరుకున్నారు, ఆ తరువాత సెర్కాన్ లో స్థిరపడ్డారు. అక్కడే మిజోరం రాష్ట్ర బాప్టిస్ట్ చర్చ్‌కు బీజం పడింది.

ఆ సమయంలోనే సావిడ్జ్, లోరైన్ గార్లు ఇద్దరూ వివాహాలు చేసుకున్నారు. సావిడ్జ్ గారు స్కాటిష్ చర్చి మిషనరి కలకత్తా బాలికల పాఠశాల సుశిక్షిత ఉపాధ్యాయురాలిగా పని చేసే మార్గరేట్ గ్రాంట్ ఆఫ్ అబర్దీన్‌ని వివాహం చేసుకున్నారు. వారిద్దరూ కలిసి బాప్టిస్టు మిషనరీలుగా పరిచర్య చేశారు. సావిడ్జ్ గారు విద్య, సామాజిక కార్యకలాపాలలో పరిచర్య చేస్తూ ఉండగా, లోరైన్ గారు దైవ సేవక, అనువాద పనుల్లో మునిగి ఉండేవారు. 1921 నాటికి సావిడ్జ్ గారు మొదలుపెట్టిన విద్యా వ్యవస్థ 15 పాఠశాలలకు, 421 మంది విద్యార్థులు స్థాయికి చేరుకుంది. 1919లో వారు అక్కడికి వచ్చిన కొత్త మిషనరీ సహాయంతో ఒక చిన్న చికిత్సాలయాన్ని ప్రారంభించారు. తర్వాత కాలంలో అదే ప్రఖ్యాతి గాంచిన సర్కాన్ క్రిస్టియన్ హాస్పిటల్ అయ్యింది. వీరి కుమారుడు సెసిల్ ఆర్థర్ గ్రాంట్ సావిడ్జ్ గారు మిజోరంలోనే ఎడ్రిన్ జోవాన్ మౌల్డ్‌ను వివాహం చేసుకున్నారు. సావిడ్జ్ గారి ప్రియమిత్రుడైన జేమ్స్ హెర్బర్ట్ లోరైన్ గారు, సావిడ్జ్ గారి పరిచర్యలో చివరి వరకు ఆయనకు సహాయకరంగా నిలిచారు.

### చివరి దినాలు

1925లో సావిడ్జ్ గారి ఆరోగ్యం దెబ్బతినడంతో ఆయన పదవీ విరమణ చేసి, 1925 ఏప్రిల్ 13వ తారీఖున మిజోరంని విడిచి ఇంగ్లాండ్‌లోని తమ సొంత పట్టణాన్ని చేరుకున్నారు. ఆయన అక్కడకు వెళ్తూ తన సమాధిలో తనతో పాటు ఉంచడానికి ఒక డబ్బా నిండా సర్కావున్ మట్టిని కూడా తీసుకువెళ్లారు. సావిడ్జ్ గారి భార్య మార్గరెట్ గారు వృద్ధాప్యం కారణంగా, 1933 ఏప్రిల్ లో బెడ్ ఫోర్డ్ షైర్ లో చనిపోయారు. సావిడ్జ్ గారు తన చివరి సంవత్సరాలను తన సోదరి శ్రీమతి గౌట్రే తో పాటు స్రెట్హాం లో గడిపారు. ఫ్రెడ్రిక్ విలియం సావిడ్జ్ గారు షుగర్ వ్యాధి కారణ అనారోగ్యంతో, 73 ఏళ్ల వయస్సులో 1935 సెప్టెంబర్ 28 తారీఖున ప్రభువు పిలుపు అందుకున్నారు. ఆయన తన జీవితాంతం వరకూ దేవుని పట్ల ఎంతో విశ్వాసాన్ని కనపరిచి, మిజోరం ప్రజల కొరకు తన తుది శ్వాస వరకూ పరిచర్య చేశారు.

# Desk of Treasurer...

క్రీస్తు ప్రార్థనలో సహభాగస్వాములైన  మీ అందరికీ మన ప్రభువు, రక్షకుడైన యేసు క్రీస్తు వారి అతి ప్రశస్త నామంలో శుభాలు తెలియజేస్తున్నాం.

గత సంవత్సర కాలమంతటిలో దేవుడు తన భద్రత, నడిపింపు, సమృద్ధిని అనుగ్రహించినందుకు మనందరి పక్షంగా ఆయనకి కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తున్నాను. మన ప్రతీ ప్రయత్నంలోనూ, మనం ఎదుర్కొన్న ప్రతీ సవాలులో ఆయన తన దైవిక హస్తాన్ని చాపి తన జ్ఞానంతో నడిపింపును అనుగ్రహించారు. ప్రతికూలతల్లో బలపరిచారు, మన హృదయాలను  భవిష్యత్తు ఉద్దేశాలతో, నిరీక్షణలతో నింపుతూ వచ్చారు. విదేశీ విరాళాల క్రమబద్ధీకరణ చట్టం 2010 (ఎఫ్‌సిఆర్‌ఏ) నుండి ఎఫ్‌ఎంపిబికి 5 సంవత్సరాలు పాటు మినహాయింపు అనుమతి (01.04.2024 నుండి 31.03.2029) వరకు లభించడంలో దేవుడు ఎంతో అద్భుత కార్యాన్ని చేశారు.

ఎఫ్‌ఎంపిబి వారి 2023-2024 ఆర్థిక సంవత్సర దస్త్రాలను, దేవుని కృపతో సమయానికి సిద్ధం చేసి అందించడం జరిగింది. 2024 సెప్టెంబర్ 21న ఎఫ్‌ఎంపిబి ద్వారా కార్యనిర్వాహక కమిటీ వారికి వీటిని సమర్పించడం జరిగింది. ఆ తర్వాత 2024 సెప్టెంబర్ 22న సర్వసభ్య సమావేశంలో కూడా వీటిని సమర్పించడం జరిగింది. ఈవిధంగా సమర్పించడానికి ఆడిటర్ గారు ఎంతో అనుకూలంగా స్పందించారు మరియు ఆర్థిక విభాగం వారు కూడా వీటిని సమయానికి సిద్ధపరిచారు. అందునుబట్టి వీరిరువురుకీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

భారత ప్రభుత్వం వారు ట్రస్టులు, ధార్మిక సంస్థలను సరికొత్త చట్టబద్ధ ఆర్థిక విధానంలోకి తీసుకువస్తున్న నేపథ్యంలో సంస్థగా మనం ఈ సవాలును ఎదుర్కోవడానికి మీరందరూ తప్పక ప్రార్థించాలని కోరుతున్నాం.

1961 ఆదాయపు పన్ను చట్టంలో మరిన్ని నూతననిబంధనలు తీసుకువస్తూ, అందులో ద్రవ్యరూప లావాదేవీలను కూడా ఆదాయపన్నులోకి చేర్చడం జరిగింది. అందులో భాగంగా ఏ వ్యక్తీ ఒక రోజులో 2 లక్షలు, ఆపై డబ్బు లావాదేవీలను ఒకేసారి లేక ఒక పనికి సంబంధించిన లావాదేవీలు చేయకూడదని నిబంధనలు తెలియజేస్తున్నాయి. ఈ నిబంధన నేపథ్యంలో దాతలు, సహకారులు తమ ఇతోధిక సహాయాన్ని ధన లావాదేవీలకు బదులుగా, ఆన్లైన్ లావాదేవీల ద్వారానే జరపగలరని విన్నవిస్తున్నాం.

ఎంతో నిబద్ధతతో, అత్యాసక్తితో రోజువారీ ఆర్థిక లావాదేవీలు జరిపే ఆర్థిక విభాగ బృంద సభ్యులందరి తరపున మీ అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

మీ మీ నిబద్ధత, సేవా పరిచర్యలను బట్టి మీలో ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

దేవుడి నామంలో పూర్తి చేయబోయే మరిన్ని గొప్ప కార్యాల వైపు పరిగెడుతూ ఉండగా దేవుడు మీకు, మీ కుటుంబానికీ సకల సమృద్ధి అనుగ్రహించును గాక!

కృతజ్ఞతలు మరియు ఆశీర్వాదాలతో,

క్రీస్తులో మీ

L. Nelson

**సి.ఏ.ఎల్. నెల్సన్**

# INDEPENDENT AUDITOR'S REPORT ON FINANCIAL STATEMENTS

To
The Members of
M/S. FRIENDS MISSIONARY PRAYER BAND

**Report on the Financial Statements:**
We have audited the Financial Statements of M/S. FRIENDS MISSIONARY PRAYER BAND, 29, High School Road, Ambattur, Chennai – 600 053 ("the Society"), which comprise of Balance Sheet as at 31st March 2024, the Income & Expenditure account and the Receipts and Payments account for the year ended 31st March 2024 and the notes to the financial statements consisting of summary of significant accounting policies.

In our opinion and to the best of our information and according to the explanations given to us,

> Subject to our "Observations on Financial Systems and Statements" attached to this Report, these Financial Statements of accounts of **M/S. FRIENDS MISSIONARY PRAYER BAND** give a true and fair view of the financial position of the Society as at 31st March 2024 and of its financial performance for the year then ended in accordance with the Accounting Standards issued by the Institute of Chartered Accountants of India (ICAI).

**Basis for Opinion:**
We have conducted our audit in accordance with Standards on Auditing (SAs) issued by the Institute of Chartered Accountants of India. Our responsibilities under those standards are further described in the *Auditor's Responsibilities for the Audit of the Financial Statement* section of our report. We are independent of the "M/s. Friends Missionary Prayer Band, Chennai" in accordance with the Code of Ethics issued by the ICAI, and have fulfilled our other ethical responsibilities in accordance with the Code of Ethics. We believe that the audit evidence we have obtained is sufficient and appropriate to provide a basis for our opinion.

**Responsibilities of Management and those charged with Governance for the Financial Statement:**
Management is responsible for the preparation and fair presentation of these financial statements that give a true and fair view of the state of affairs and results of operations in accordance with the accounting principles generally accepted in India. This responsibility includes the design, implementation and maintenance of internal control relevant to the preparation and presentation of these Financial Statements that give a true and fair view and are free from material misstatement, whether due to fraud or error.

JSAS & ASSOCIATES FRN 014859S CHENNAI-40 CHARTERED ACCOUNTANTS



Old No.: 92/7, New No.:46/7, 3rd Floor, T-Block (T-92) 5th Main Road, Annanagar, Chennai - 600 040.
Tel.: 044-4855 1833, 044-2626 3800, E-mail : office.jsas@gmail.com, Website : www.cajsas.com

In preparing the financial statements, management is responsible for assessing the entity's ability to continue as a going concern, disclosing, as applicable, matters related to going concern and using the going concern basis of accounting unless management either intends to liquidate the entity or to cease operations, or has no realistic alternative but to do so.

Those charged with governance are responsible for overseeing the Organization's financial reporting process.

Auditor's Responsibilities for the Audit of the Financial Statement:
Our objectives are to;

1. Obtain reasonable assurance about whether the financial statements as a whole is free from material misstatement, whether due to fraud or error, and to issue an auditor's report that includes our opinion. Reasonable assurance is a high level of assurance, but is not a guarantee that an audit conducted in accordance with Standards on Auditing (SAs) will always detect a material misstatement when it exists. Misstatements can arise from fraud or error and are considered material if, individually or in the aggregate, they could reasonably be expected to influence the economic decisions of users taken on the basis of these financial statements.

   As part of an audit in accordance with SAs, we exercise professional judgment and maintain professional scepticism throughout the audit. Identify and assess the risks of material misstatement of these Financial Statements, whether due to fraud or error, design and perform audit procedures responsive to those risks, and obtain audit evidence that is sufficient and appropriate to provide a basis for our opinion. The risk of not detecting a material misstatement resulting from fraud is higher than for one resulting from error, as fraud may involve collusion, forgery, intentional omissions, misrepresentations, or the override of internal control.

2. Obtain an understanding of internal control relevant to the audit in order to design audit procedures that are appropriate in the circumstances, but not for the purpose of expressing an opinion on the effectiveness of the entity's internal control.

3. Evaluate the appropriateness of accounting policies used and the reasonableness of accounting estimates, if any, and related disclosures made by management.,

4. Evaluate the overall presentation, structure and content of these Financial Statements, including the disclosures, and whether these Financial

Statements represent the underlying transactions and events in a manner that achieves fair presentation.

5. We have communicated with those charged with governance regarding, among other matters, significant audit findings, including any significant deficiencies in internal control that we identified during our audit.

Our responsibility is to express an opinion on these Financial Statements based on our audit. We conducted our audit in accordance with the Standards of Auditing (SA) as prescribed by the Institute of Chartered Accountants of India (ICAI). These Standards require that we comply with ethical requirements and plan and perform the audit to obtain reasonable assurance about whether these financial misstatements.

An audit involves performing procedures to obtain audit evidence about the amounts and disclosures in these Financial Statements. The procedures selected depend on the auditor's judgment, including the assessment of the risks of material misstatement, of these Financial Statements, whether due to fraud or error. In making those risk assessments, the auditor considers the internal control relevant to the entity's preparation and fair presentation of these Financial Statements in order to design audit procedures that are appropriate in the circumstance, but not for the purpose of expressing an opinion on the effectiveness of the entity's internal control. An audit also includes evaluating the appropriateness of the accounting policies used and the reasonableness of the accounting estimates made by the management, as well as evaluating the overall presentation of these financial statements.

We believe that the audit evidence we have obtained is sufficient and appropriate to provide a basis for our audit opinion.

For J S A S & Associates
Chartered Accountants
(FRN. 014859S)

John Ravindran Moses
Partner
(Mem. No. 028566)

Place: Chennai
Date:

**FRIENDS MISSIONARY PRAYER BAND**

29 High School Road, Ambattur, Chennai - 600053

**INCOME AND EXPENDITURE ACCOUNT FOR THE YEAR ENDED 31ST MARCH 2024**

| EXPENDITURE | 2023 - 2024 Amount in Rs. | 2022 - 2023 Amount in Rs. | INCOME | 2023 - 2024 Amount in Rs. | 2022 - 2023 Amount in Rs. |
|---|---|---|---|---|---|
| **FOREIGN CONTRIBUTION A/C PAYMENTS** | | | **FOREIGN CONTRIBUTION A/C RECEIPTS** | | |
| **Programme Expenses:** | | | By Bank Interest- Savings Bank A/c | 77,865 | 1,68,621 |
| To Calamity Relief Expenses | - | 1,12,500 | By Fixed Deposit Interest | 57,50,957 | 33,70,062 |
| To Community Dev Child Care Expenses | 12,99,167 | 7,28,481 | By Donation Calamity Relief | - | 5,01,217 |
| To Community Dev Educational Exp. | 12,04,428 | 24,03,686 | By Donation Christmas Gift | 8,000 | 1,27,632 |
| To Community Dev Project Medical Care | 17,78,273 | 5,63,533 | By Donation - Church Construction | 21,94,606 | 35,97,241 |
| To Church Consruction | 7,09,523 | 17,56,396 | By Donation - Community Dev. Camps | 11,76,410 | 29,72,632 |
| **Administration Expenses:** | | | By Donation Community Dev - Child Care | 7,95,603 | 13,14,752 |
| To Bank Charges | 67,892 | 40,438 | By Donation Community Dev - Education | 24,26,428 | 1,22,27,485 |
| To Repairs & Renewals | 10,93,750 | 6,552 | By Donation General | 93,219 | 6,16,063 |
| To Meeting Expenses | 42,190 | 37,500 | By Donation - Building | 2,28,41,659 | 2,43,14,028 |
| To Staff Medical Expenses | 33,70,660 | 29,19,137 | By Donation HR Study Scholarship | - | 5,98,150 |
| **DOMESTIC PAYMENTS** | | | By Donation Medical | 37,69,053 | 95,83,630 |
| **Programme Expenses:** | | | By Donation - Monthly Pledge | 26,89,797 | 48,08,002 |
| To Calamity Relief Expenses | 8,73,428 | 20,000 | By Donation Training & Development | 5,93,739 | 10,74,200 |
| To Children Education Expenses | 2,33,64,884 | 1,87,84,542 | **DOMESTIC RECEIPTS** | | |
| To Children Higher Study Scholarship Expenses | 77,22,611 | 70,88,812 | By Bank Interest- Savings Bank A/c | 11,09,894 | 17,62,996 |
| To Church Construction | 5,58,35,367 | 6,44,32,924 | By Fixed Deposit Interest | 1,64,13,773 | 1,79,99,128 |
| To Community Dev Camp Expenses | | | By Donation - Annual Meet | 61,27,849 | 63,04,377 |
| Training & Development | 91,95,688 | 70,29,044 | By Donation - Calamity Releif | 37,93,392 | 2,60,410 |
| Community Dev Camp Exp | 5,50,70,727 | 6,01,57,270 | By Donation - Children Home Maintenance | 27,00,346 | 21,03,221 |
| Linguistic Work | 12,87,702 | 5,84,060 | By Donation - Christmas Gift | 3,85,48,546 | 3,91,85,173 |

JSAS & ASSOCIATES * CHARTERED ACCOUNTANTS *
FRN 014859S
CHENNAI-40

**FRIENDS MISSIONARY PRAYER BAND**

29 High School Road, Ambattur, Chennai - 600053

**INCOME AND EXPENDITURE ACCOUNT FOR THE YEAR ENDED 31ST MARCH 2024**

| EXPENDITURE | 2023 - 2024 Amount in Rs. | 2022 - 2023 Amount in Rs. | INCOME | 2023 - 2024 Amount in Rs. | 2022 - 2023 Amount in Rs. |
|---|---|---|---|---|---|
| To Community Development Expenses | | | By Donation - Church Construction | 6,30,15,068 | 6,02,98,571 |
| Medical Care Expenses | 36,80,851 | 22,59,204 | By Donation Community Dev - Camp | 65,70,994 | 1,34,16,296 |
| Child Care Expenses | 16,89,50,150 | 14,66,89,934 | By Donation Community Dev - Child Care | 16,05,92,330 | 15,51,65,087 |
| Educational Expenses | 6,83,452 | 5,50,642 | By Donation - Community Dev. Education | 54,57,718 | 24,42,243 |
| Vocational Training Expenses | 18,75,000 | 31,57,475 | By Donation - Community Dev. Health Care | 3,89,946 | 3,21,830 |
| Adult Literacy | 67,961 | 5,30,935 | By Donation Field Equipments | 2,15,480 | 11,97,987 |
| To General, Hospitality & Maintenance | | | By Donation - Adult Literacy | 41,750 | 12,000 |
| Mission Field | 70,02,729 | 58,25,797 | By Donation - Linguistic Work | 10,41,300 | 5,61,490 |
| Others | 5,48,987 | 98,340 | By Donation General | 5,15,38,971 | 5,03,16,880 |
| To Medical Expenses | | | By Donation - Building | 71,89,935 | 30,87,257 |
| Mission Field | 83,94,045 | 90,42,476 | By Donation HR Study Scholarship | 15,03,848 | 14,24,671 |
| To Meeting Expenses | | | By Donation Medical | 56,92,173 | 69,16,928 |
| Mission Field | 3,93,674 | 9,68,549 | By Donation - Monthly Pledge | 37,07,49,718 | 36,13,95,994 |
| Annual Meet Expenses | 82,45,163 | 53,97,285 | By Donation - Music & Media | 3,89,891 | 5,56,841 |
| National Missionaries Conference | 1,70,33,224 | - | By Donation National Missionaries Conference | 54,70,495 | - |
| To Postage & Courier | | | By Donation National Navodaya Meetings | - | 12,500 |
| Mission Field | 2,02,359 | 2,20,881 | By Donation Through Field Congregation | 14,51,066 | 44,13,000 |
| Magazine Postage | 35,30,101 | 30,02,237 | By Donation - Training & Development | 48,19,375 | 44,24,314 |
| To Printing & Stationary | | | By Donation - Vehicles | 79,31,880 | 36,56,475 |
| Mission Field | 18,08,710 | 6,07,560 | By Donation Vocational Training | 8,150 | 11,000 |
| Magazine Printing | 1,06,47,679 | 1,39,16,828 | By Miscellaneous Income | 4,39,364 | 4,84,620 |
| To Promotional Material Expenses | 71,77,945 | 83,19,547 | By Sale of Vehicles | 4,24,500 | |

JSAS & ASSOCIATES ★ CHARTERED ACCOUNTANTS ★ FRN 014899S CHENNAI-40

**FRIENDS MISSIONARY PRAYER BAND**

29 High School Road, Ambattur, Chennai - 600053

**INCOME AND EXPENDITURE ACCOUNT FOR THE YEAR ENDED 31ST MARCH 2024**

| EXPENDITURE | 2023 - 2024 Amount in Rs. | 2022 - 2023 Amount in Rs. | INCOME | 2023 - 2024 Amount in Rs. | 2022 - 2023 Amount in Rs. |
|---|---|---|---|---|---|
| To Rent & Rates | | | By Pension Fund | 10,31,403 | - |
| Mission Field | 96,24,877 | 95,65,378 | By Interest on Income Tax Refund | - | 1,26,590 |
| To Repairs & Renewals | | | By Excess of Expenditure Over Income | 1,38,30,927 | 50,61,270 |
| Mission Field | 92,91,816 | 42,20,719 | | | |
| To Salary & Allowances | | | | | |
| Mission Field | 10,31,71,756 | 9,52,74,533 | | | |
| To Staff Higher Study Expenses | 2,76,992 | 1,64,706 | | | |
| To Telephone & Trunk Calls | | | | | |
| Mission Field | 21,90,859 | 22,15,581 | | | |
| To Travelling Expenses | | | | | |
| Mission Field | 1,78,24,587 | 1,82,96,200 | | | |
| To Vehicle Maintenance | | | | | |
| Mission Field | 1,33,56,374 | 1,34,24[illegible] | | | |
| **Administration Expenses:** | | | | | |
| To Audit Fees & Other Expenses | 2,65,500 | 1,35,700 | | | |
| To Bank Charges | 4,07,834 | 2,50,710 | | | |
| To Christmas Gift | 3,72,96,538 | 3,34,44,210 | | | |
| To Contribution To EPF | 2,38,57,621 | 1,92,52,464 | | | |
| To EPF Damages | 1,53,60,108 | 4,93,86,821 | | | |
| To EPF- Interest | 74,11,146 | 73,61,572 | | | |
| To FBF Gifts | 5,32,800 | 8,21,405 | | | |

JSAS & ASSOCIATES * CHARTERED ACCOUNTANTS * FRN 014859S CHENNAI-40

**FRIENDS MISSIONARY PRAYER BAND**

29 High School Road, Ambattur, Chennai - 600053

| INCOME AND EXPENDITURE ACCOUNT FOR THE YEAR ENDED 31ST MARCH 2024 | | | | | |
|---|---|---|---|---|---|
| **EXPENDITURE** | **2023 - 2024 Amount in Rs.** | 2022 - 2023 Amount in Rs. | **INCOME** | **2023 - 2024 Amount in Rs.** | 2022 - 2023 Amount in Rs. |
| To General, Hospitality & Maintenance | 31,68,873 | 90,43,625 | | | |
| To Gratuity | 52,33,295 | 83,84,522 | | | |
| To Legal Fees | 24,173 | 4,28,085 | | | |
| To Medical Expenses | 86,67,644 | 58,01,817 | | | |
| To Meeting Expenses | 31,63,623 | 35,62,881 | | | |
| To Office Maintenance | 36,87,186 | 30,04,321 | | | |
| To Pension Expenses | 1,22,04,413 | 1,15,66,507 | | | |
| To Postage & Courier | 26,61,376 | 25,28,968 | | | |
| To Printing & Stationary | 91,34,836 | 60,13,869 | | | |
| To Rent & Rates | 2,65,88,779 | 2,65,16,182 | | | |
| To Repairs & Renewals | 43,11,736 | 39,80,211 | | | |
| To Salary & Allowances | 4,53,07,096 | 5,45,67, | | | |
| To Staff Welfare | | | | | |
| Holiday Allowance | 21,15,178 | 13,33,785 | | | |
| Warm Cloth Allowance | 28,26,600 | 22,98,985 | | | |
| Staff Welfare - General | 19,89,972 | 36,86,445 | | | |
| To SBF Gift | 1,07,821 | 1,73,940 | | | |
| To Subscription To Other Missions | | 26,500 | | | |
| To Taxes & Insurance | 10,16,742 | 5,81,438 | | | |
| To Taxes & Rates | 6,31,069 | 3,42,547 | | | |

**FRIENDS MISSIONARY PRAYER BAND**

29 High School Road, Ambattur, Chennai - 600053

**INCOME AND EXPENDITURE ACCOUNT FOR THE YEAR ENDED 31ST MARCH 2024**

| EXPENDITURE | 2023 - 2024 Amount in Rs. | 2022 - 2023 Amount in Rs. | INCOME | 2023 - 2024 Amount in Rs. | 2022 - 2023 Amount in Rs. |
|---|---|---|---|---|---|
| To Telephone & Trunk Calls | 11,65,536 | 11,42,328 | | | |
| To Travelling Expenses | 43,04,587 | 41,98,104 | | | |
| To Vehicle Maintenance | 21,87,263 | 19,30,218 | | | |
| To Depreciation - As per annexed Statement | 3,63,82,491 | 3,60,12,120 | | | |
| TOTAL | 82,09,07,416 | 80,81,92,863 | TOTAL | 82,09,07,416 | 80,81,92,863 |

REFERRED TO IN OUR REPORT OF EVEN DATE
For JSAS & ASSOCIATES
CHARTERED ACCOUNTANTS
FIRM REGN NO : 014859S

Place : Chennai
Date : 21.09.2024

JOHN BERLIN
GENERAL SECRETARY

L.NELSON
TREASURER

JOHN RAVINDRAN MOSES
PARTNER MEM. NO . 028566

UDIN : 24028566BKGRAB1766

## FRIENDS MISSIONARY PRAYER BAND

29 High School Road, Ambattur, Chennai - 600053

### DEPRECIATION STATEMENT FOR THE YEAR ENDED 31ST MARCH 2024

| PARTICULARS | W.D.V. AS ON 31 March-2023 | ADDITIONS 2023 - 2024 | DELETIONS 2023 - 2024 | GROSS BLOCK | RATE OF DEPRECIATION | DEPRECIATION AMOUNT | W.D.V. AS ON 31-MAR-2024 |
|---|---|---|---|---|---|---|---|
| Bicycle | 11,82,192 | 1,43,070 | | 13,25,262 | 10% | 1,27,010 | 11,98,252 |
| Building on Lease Land | 75,982 | - | | 75,982 | 10% | 7,598 | 68,384 |
| Buildings* | 25,86,22,111 | 1,80,63,888 | | 27,66,85,999 | 10% | 2,71,38,264 | 24,95,47,735 |
| Computer | 1,67,797 | 5,34,809 | | 7,02,606 | 60% | 2,96,247 | 4,06,359 |
| Equipment | 2,73,52,382 | 25,31,948 | | 2,98,84,330 | 15% | 43,38,262 | 2,55,46,067 |
| Four/Six Wheelers | 68,19,295 | 64,09,629 | 2,60,000 | 1,29,68,924 | 15% | 14,83,456 | 1,14,85,468 |
| Furniture & Fittings | 17,62,916 | 4,11,750 | | 21,74,666 | 10% | 2,01,884 | 19,72,782 |
| Generator | 32,42,901 | 6,95,700 | | 39,38,601 | 15% | 5,50,463 | 33,88,138 |
| Land* | 12,11,22,289 | | 7,65,753 | 12,03,56,536 | 0% | - | 12,03,56,536 |
| Motor Cycle/Scooter | 1,26,08,465 | 34,19,051 | 1,64,500 | 1,58,63,016 | 15% | 22,39,306 | 1,36,23,710 |
| Construction in Progress | - | 2,39,67,357 | - | 2,39,67,357 | 0% | - | 2,39,67,357 |
| **TOTAL** | **43,29,56,331** | **5,61,77,202** | **11,90,253** | **48,79,43,280** | | **3,63,82,491** | **45,15,60,789** |

** Reclassification of land to building*

REFERRED TO IN OUR REPORT OF EVEN DATE
For JSAS & ASSOCIATES
CHARTERED ACCOUNTANTS
FIRM REGN NO : 014859S

Place : Chennai
Date : 21.09.2024

JOHN BERLIN
GENERAL SECRETARY

L.NELSON
TREASURER

JOHN RAVINDRAN MOSES
PARTNER MEM. NO . 028566

UDIN: 24028566BKGRAB1766

# FRIENDS MISSIONARY PRAYER BAND

29 High School Road, Ambattur, Chennai - 600053

## BALANCE SHEET AS AT 31 MARCH 2024

| LIABILITIES | SCH | VALUE AS AT 31-MAR-2024 | VALUE AS AT 31-MAR-2023 | ASSETS | SCH | VALUE AS AT 31-MAR-2024 | VALUE AS AT 31-MAR-2023 |
|---|---|---|---|---|---|---|---|
| **CAPITAL FUND** | 1 | 50,97,50,339 | 52,35,81,266 | **FIXED ASSETS** | 6 | 45,15,60,789 | 43,29,56,331 |
| **FUNDS** | | | | **INVESTMENTS** | | | |
| Endowment Funds | 2 | 1,74,65,767 | 1,70,65,767 | Deposits with Banks | 7 | 40,75,48,004 | 42,37,65,893 |
| Staff Benefits Funds | 3 | 23,04,90,642 | 22,71,99,913 | **CURRENT ASSETS** | | | |
| Others Funds | 4 | 15,76,04,947 | 15,75,99,197 | Loans and Advances | 8 | 6,13,36,217 | 7,60,32,778 |
| | | | | TDS Receivable | | 34,38,045 | 17,83,861 |
| **CURRENT LIABILITES** | 5 | 4,22,08,392 | 3,97,25,550 | Security and Caution Deposit | | 5,67,840 | 5,67,840 |
| Earnest Money Deposit | | 85,943 | 85,943 | Cash in Hand | | 2,63,100 | 8,01,870 |
| | | | | Cash at Bank | 9 | 3,28,92,034 | 2,93,49,062 |
| **TOTAL** | | 95,76,06,030 | 96,52,57,636 | **TOTAL** | | 95,76,06,030 | 96,52,57,636 |

REFERRED TO IN OUR REPORT OF EVEN DATE
For JSAS & ASSOCIATES
CHARTERED ACCOUNTANTS
FIRM REGN NO : 014859S

Place : Chennai
Date : 21.09.2024

JOHN BERLIN
GENERAL SECRETARY

L.NELSON
TREASURER

JOHN RAVINDRAN MOSES
PARTNER MEM. NO . 028566

UDIN: 24028566BKGIRAB1766

## నవంబర్ 1

శుక్రవారం

Happy Birthday

క్రైతియిన్‌గిన్ వైఫై, తాంగ్‌లాల్ జౌ,

శ్రీమతి మేరి ముర్ము దినేష్

# జమ్మూ కాశ్మీర్

## మజల్తా

### వసావే ఏలేష్ & ప్రభు సునీత

4 గ్రామాలలో 256 మంది సువార్తను విన్నారు. అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ మహాస మరియు భగత్ సమూహాలలో సువార్తకు మంచి స్పందనలు ఉన్నాయి. మా కొత్తగా పరిచయమైన గునిచంద్ మరియు జ్ఞాన్‌చంద్‌లను బట్టి. 13 ఏళ్లుగా మానసిక కుంగుబాటుతో బాధపడుతున్న భల్వంత్ సింగ్ మరియు రాకేష్ కుమార్ ప్రార్థనల ద్వారా విముక్తి పొందారు. మా మిషనరీ భార్యకు వారి వాహనం దారిలో కుక్క వచ్చి కిందపడిపోవడంతో గాయపడిన సందర్భంలో ప్రభువు కాపాడారు.

ఈ ఫీల్డ్‌లో ఆదివారం ఆరాధనను నిర్వహించడానికి కొత్త ఆరాధన కేంద్రం కొరకు. సెల్లా, మన్వాల్ మరియు రాంకోట్‌లోని విశ్వాసులు వ్యతిరేకతకు భయపడి తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోలేకపోతున్నారు. పిల్లల కోసం పరిచర్య గ్రామాల్లో ప్రారంభించబడింది, ఇది వారి తల్లిదండ్రులను దేవుని వాక్యానికి ఆకర్షించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. కొండలలో నివసించే మహాస, భగత్, చమర్ ప్రజల సమూహాల మధ్య పరిచర్యకు ద్వారాలు తెరువబడునట్లు.

## ఆర్.ఎస్.పుర

### లున్మిన్తాంగ్ బైట్ & లామ్మీటింగ్ తౌతాంగ్

అగసా చర్చిలో ఆరాధన తిరిగి పునరుద్ధరించ బడింది. విజయ్, ప్రియ దంపతుల ప్రార్థనలకు జవాబుగా దేవుడు బిడ్డను అనుగ్రహించాడు. 5 గ్రామాలలో 750 మందికి సువార్త ప్రకటించబడింది.

కులియన్ చర్చిలో వెనుకకు జారిపోయిన విశ్వాసుల కొరకు ప్యాప్లీ దేవి క్యాన్సర్ నుండి స్వస్థత కొరకు. కులియన్ మరియు అగసా చర్చిలలో చిన్న ప్రార్థనా కూటాలు ప్రారం భించబడాలి. ఘటర్‌పూర్ మరియు తాలూకాన్ చర్చిలోని విశ్వాసుల ఆత్మీయ ఎదుగుదల కొరకు. వడాల గ్రామంలో ఆరాధ బృందం ఏర్పాటు కొరకు.

# హిమాచల్ ప్రదేశ

## కర్సోగ్

### పవన్ కుమార్ & ప్రభాషిణి దేవి

సుష్మా తన భర్త కోసం ఉపవాసం మరియు ప్రార్థనలు చేయగా నిరుద్యోగిగా ఉన్న రికు, దేవుని దయతో అసిస్టెంట్ పోలీస్ ఉద్యోగం పొందుకున్నాడు. నోరు మరియు కడుపులో పుండుతో బాధపడుతున్న ప్రియకు నిరంతర ప్రార్థన ద్వారా దేవుడు స్వస్థతను అనుగ్రహించాడు. చర్మ అలెర్జీతో బాధపడుతున్న మా మిషనరీ ప్రార్థనల ద్వారా పూర్తిగా నయమయ్యాడు.

క్యాన్సర్ చివరి దశలో ఉన్న శ్రీనానక్ సంద్‌ను ఓదార్చాలని మరియు దేవుడు అతన్ని పూర్తిగా నయం చేయాలని. ప్రమాదంలో తన రెండు చేతులను కోల్పోయిన గోకుల్‌రాం కోలుకోవడం కోసం, అతని కుమార్తె - డెలివరీ కోసం, దుష్టశక్తితో వేధింపబడుతున్న డైసీ కొరకు. సునీల్ సాక్ష్య జీవితం కొరకకు. రామాలాల్ భార్య అనారోగ్యం నుంచి కోలుకోవాలని పోలీస్.

నవంబర్
2
శనివారం

## రోహ్రు

### జాన్సన్ శంకర్ & జెబరాణి

ముగ్గురు వ్యక్తులు వారి పాపపు జీవితం నుండి పశ్చాత్తాపపడి యేసుక్రీస్తును అంగీకరించారు. రెండో అంతస్తు నుంచి పడి మాటలు కోల్పోయిన హర్‌సింగ్‌ను అతని మనవడు ప్రార్థించగా, చికిత్స అనంతరం కోలుకున్నాడు. బైబిల్‌పై శిక్షణ పొందిన 5 గురు పట్టభద్రులయ్యారు. ప్రమాదానికి గురైన స్థానిక సువార్తికుడు విక్కీ పెద్దగా గాయాలు లేకుండా రక్షించబడ్డాడు. దాన్విక బీఎస్సీ ఫారెస్ట్రీ నేర్చుకోవడానికి సీటు వచ్చింది.

కడుపులో అధిక మాంసం పెరగడం వల్ల బాధపడుతున్న నాయురా వైద్యం కోసం. దురాత్మబారి నుండి పూనం విముక్తి కోసం. జినా తన ఇంట్లో నివసించే నల్ల నాగుపాము నుండి రక్షించబడ్డాడు.

## అన్నీ

### జిన్ సామ్ చింగ్ & హెూయిహ్మిక్కామ్

ఇద్దరు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. నిర్వహించిన విబిఎస్‌లో 25 మంది చిన్నారులు హాజరై దేవుని వాక్యాన్ని విన్నారు. కార్డియో వ్యాధితో బాధపడుతున్న నత్తర్ సింగ్ కోల ుకుంటున్నారు. వర్షా దురాత్మ బారి నుండి విముక్తి పొందింది.

కొత్త విశ్వాసి హేమా దేవి మరియు ఆమె కుటుంబ సభ్యులు సాతాను దాడుల కారణంగా తరచుగా అనారోగ్యం పాలవుతున్నారు. మహేష్ కుటుంబంలో నెలకొన్న గందరగోళాలు తొలగి పోవాలని. చర్చిలోని విశ్వాసులతో పాటు ప్రార్థనా బృందం సభ్యుల కోసం నీతార్ గ్రామంలో ఏర్పాటు చేయబడిన ఉపవాస ప్రార్థన మంచిగా జరుగునట్లు. రాజ్‌కుమార్ తన చెడు స్నేహాలను వదిలించుకోవడానికి మరియు అతని తల్లిదండ్రులకు లోబడటానికి.

## రెకాంగ్పీయో

### ఎ.శంకర్ & రూత్ మేరీ

జీసస్ ఫిల్మ్ మొదటిసారిగా 3 గ్రామాల్లో ప్రదర్శించబడింది. సంకాల గ్రామంలో కొత్తగా ఆరాధనకు హాజరవుతున్న సునీత, విమల, జెర్మ, రాజ్‌కుమ్మ, సావిత్రిలను బట్టి. రాజూరియా కుటుంబం ప్రార్థనకు సమాధానంగా ఒక బిడ్డతో ఆశీర్వదించబడింది. ప్రార్థన మరియు చికిత్స తర్వాత సంధియా కాలేయంలో సమస్య తొలగిపోయింది

క్యాన్సర్ చివరి దశలో ఉన్న ఇమాన్‌సింగ్ తండ్రి బిర్మానుపై దైవిక స్పష్టత కోసం. పరిచర్యకు ఉన్న వ్యతిరేకత మరియు దానిని పురికొల్పుతున్న వ్యక్తులలో మార్పు కొరకు. గుబిరాజ్ పైల్స్ నుంచి కోలుకునేటట్లు.




## Happy Birthday

శ్రీమతి మార్గరెట్ జోతిమణి అసిర్

## జియోరి

జాంఖోంగం ఐరీన్ లెథెన్‌మౌంగ్ హౌకిప్

కొత్తగా 165 మందికి సువార్త బోధించబడింది. 13 గ్రామాల్లో ఫాలోఅప్ పరిచర్య జరిగింది. రక్తహీనత సమస్యతో పాలిపోయిన కీయన్ ప్రార్థన ద్వారా కోలుకున్నారు. పియాన్స గ్రామంలో ఒక కుటుంబం ప్రభువును తెలుసుకున్నారు.

బలహీనతతో ఏ పని చేయలేకపోతున్న రాంకాలీ స్వస్థత కొరకు. రాజ్‌కుమార్ శరీరంలో యూరి యా స్థాయి ఎక్కువగా ఉండడం వల్ల కిడ్నీలు సరిగా పనిచేయుట లేదు. ప్రభువు అతనిని స్వస్థపరచునట్లు. విశ్వాసంలో వెనుకబడిన ఉష మరియు పాహి కోసం. స్థానిక సువార్తికుడు హీరాలాల్ సోదరి భూ సేకరణ కేసులో సామరస్యపూర్వక తీర్పు కోసం.

# పంజాబ్

## మానస

### డెబ్రట్టా బిస్వాస్ & మన్నా సింగ్

వెన్నునొప్పి కారణంగా ఉద్యోగం కోల్పోయిన మంజిత్ సింగ్‌కు స్వస్థత పొందదుకుని తిరిగి ఉద్యోగం పొందాడు. ప్రార్థన ద్వారా సందీప్ కొత్త ఇల్లు కొనగలిగాడు. విశ్వాసులు ప్రార్థన చేసినప్పుడు గురుసరణ్ కౌర్ దెయ్యాల బారినుండి విడిపించబడ్డాడు. స్థానిక సువార్తికుడు సత్పాల్ కుమారుడి మంచి ఉద్యోగం పొందాడు.

సుర్జిత్ సింగ్ భూమి సమస్యపై కోర్టు కేసులో సానుకూల తీర్పును పొందాలని. పుర్జిత్, ప్రేమ్‌కలన్, ఉర్ధా మరియు షిదవాడ గ్రామాలలో జరిగే సువార్త సమావేశం ఫలవంతం కావడానికి. వలస కార్మికుల రక్షణ కోసం మరియు వారు తమ ఉద్యోగ నిమిత్తం వివిధ రాష్ట్రాలలో ఉన్నప్పుడు వారి ఆత్మీయ జీవితం కొరకు.

## అహ్మద్‌ఘర్ మండి

### కృపా రక్షణ బర్రే & షెకీనా

ఈ ఫీల్డ్‌లో 3 రోజుల ఉపవాస ప్రార్థన నిర్వహించబడగా అనేక మంది స్థానిక సువార్తికులు మరియు విశ్వాసులు ఇందులో పాల్గొని తమ ప్రజల రక్షణ కొరకు ప్రార్థించారు. బాలేవల్, ఆలంకీర్ మరియు లాడలా గ్రామాలలో మొదటిసారిగా సువార్త వ్యక్తిగతంగా పంచుకోబడింది. పాము కాటు నుండి హర్‌ప్రీత్‌ను, పేగులో ఇన్‌ఫెక్షన్ నుండి నికితాను, కామెర్లు మరియు టైఫాయిడ్ నుండి దీపక్‌ను దేవుడు స్వస్థపరిచాడు.

విశ్వాసులు తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించడానికి. సర్వైకల్ ట్యూమర్‌తో బాధపడుతున్న మన్‌ప్రీత్ కౌర్‌కి వైద్యం కోసం, రీనా టిబి నుంచి, దీపక్ లివర్ ఇన్‌ఫెక్షన్ నుండి స్వస్థత కొరకు. రాబోయే నెలల్లో విశ్వాసులకు మేళా విజయవంతంగా జరగాలని, ప్రభుత్వం నుండి అవసరమైన అనుమతులు పొందాలని, మేళాకు అవసరమైన నిధులు మరియు సామగ్రిని పొందునట్లు మరియు సువార్త ప్రకటన కొరకు.

**నవంబర్**

**4**

సోమవారం

## Happy Birthday

శ్రీమతి ముత్తా రత్నకుమారి సతీష్

## జైతో

### చిత్తరంజన్ టాండీ & తేజస్విత

5 గురు వ్యక్తులు ప్రభువును అంగీకరించారు మరియు ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. చర్చి పెద్దలకు సోల్ విన్నర్స్ ట్రైనింగ్ ఇవ్వబడింది. నిరంతర ప్రార్థన కారణంగా 7 సం॥రాలుగా కష్టపడుతున్న మోనికా వెన్నెముక సమస్య నుండి కోలుకుంది. బల్వీందర్ సింగ్‌కు ప్రభుత్వ పోస్టింగ్ వచ్చింది. జైతో చర్చి చుట్టూ కాంపౌండ్ గోడ నిర్మించబడింది.

ప్రభువును అంగీకరించడానికి సువార్తపై ఆసక్తి చూపే సోగన్‌లాల్ కోసం. జెస్పాల్ కోసం, రాణి కౌర్, రాజేంద్ర మరియు మణింతర్ సింగ్ త్వరలో ప్రభువును అంగీకరించాలి. ధరమ్ సింగ్, ధరన్‌బీర్ సింగ్ మరియు జస్బన్ సింగ్ తమ విశ్వాసంలో దృఢంగా ఉండేందుకు. వర్షాకాలం తర్వాత హర్యానా మరియు రాజస్థాన్‌లలో పత్తి పొలాల్లో పనికి వెళ్ళే మన విశ్వాసుల రక్షణ కోసం.

# హర్యానా

## రతియా

### కార్తికేయ &జయంతి

ఇద్దరు వ్యక్తులు యేసును తమ రక్షకుడిగా అంగీకరించారు. విక్రం దురాత్మబారి నుండి మరియు మూర్ఛ నుండి విముక్తి పొందాడు. 8 చోట్ల ఫిల్మ్ పరిచర్య జరిగింది. సీమారాణి మరియు హర్‌ప్రీత్‌సింగ్‌లు టైఫాయిడ్ మరియు అంటు వ్యాధి నుండి స్వస్థత పొందారు. మంజు రాణి దురాత్మ బారి నుండి విడుదలైంది. కాన్ఫరెన్స్ కాల్ ద్వారా సాగుతున్న మహిళల ప్రార్థన క్రమపద్ధతిలో సాగుతోంది.

ఇటీవల మరణించిన అక్కో మరియు రమేష్ కుటుంబ సభ్యుల ఓదార్పు కోసం. రొమ్ములోని తిత్తి నుండి లక్ష్మి స్వస్థత కొరకు. బల్వీర్‌సింగ్ తన మద్యపాన వ్యాపారం విడిచిపెట్టి ప్రత్యామ్నాయ ఉద్యోగం సంపాదించడానికి. శ్వాస సమస్యల నుండి సోమత్ మరియు రాములు, టిబి నుండి అమర్, బబ్లీ మరియు బోబి స్వస్థత కొరకు. సీరా, కిరాణా మరియు సత్పాల్‌లు మద్యం సేవించడం నుండి, రేఖ మరియు లక్వీందర్‌లు దురాత్మబారి నుండి విడుదల కొరకు.

## విమోచకుడైన దేవుడు

మధ్యప్రదేశ్‌లోని కండువా ఫీల్డ్‌లోని నవల్‌పురాకు చెందిన భీంసింగ్‌కు లక్ష్మీ అనే కుమార్తె దురాత్మచేత పీడించబడుతోంది. విశ్వాసులు ఆమె కొరకు ప్రార్థించినప్పుడు, ఆమె విడుదల పొందింది. అయితే, ఆమె తండ్రి విశ్వాసం నుండి వైదొలిగి, మాంత్రికుల సహాయం కోరడంతో, లక్ష్మి మరలా దురాత్మ బారినపడి తననుతాను గాయపరచుకుంటూ ఇతరులను కూడా గాయపరుస్తుంది. చర్చిలో ఉపవాస ప్రార్థన సమావేశానికి లక్ష్మిని తీసుకువచ్చినప్పుడు, విశ్వాసుల ఆమె కొరకు ప్రార్థించగా విడుదల పొందింది. ఇప్పుడు తండ్రి మరియు కుమార్తె ఇద్దరూ తమ సాక్ష్యాన్ని బంధువులతో పంచుకుంటున్నారు, వారి విమోచనను బట్టి దేవుణ్ణి స్తుతిస్తున్నారు.

నవంబర్
5
మంగళవారం

Happy Birthday

ఎస్. జయశ్రీ

## జీవన్ నగర్

### అలియాకిమ్ జెనా & దీపిక

చర్చి పెద్దలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం. దబావలిలో జరిగిన మహిళా శిక్షణా కార్యక్రమంలో 34 మంది మహిళలు పాల్గొని ఆశీర్వదించబడ్డారు. చాలా కాలం తర్వాత, దేవుడు అబుబ్‌సెహర్ ప్రాంతంలో నిర్వహించబడే సత్సంగ్‌కు ద్వారాలు తెరవగా 200 మంది సువార్త వినగా 20 కొత్త నిబంధనలు వారికి పంచబడ్డాయి. బాల్మీకి మరియు మహాస ప్రజల సమూహాలలో కొత్త కుటుంబాలు క్రీస్తును అంగీకరించుచున్నాయి.

తన కుటుంబాన్ని యేసుక్రీస్తుపై విశ్వాసం ఉంచేలా ప్రార్థించమని మిషనరీని ఆహ్వానించిన దాబావల్లి గోపాల్ రామ్ కుటుంబం కోసం. సత్సంగ్ మరియు విశ్వాసుల సమావేశాలు అబూబ్‌సెహర్ గ్రామంలో క్రమం తప్పకుండా నిర్వహించబడునట్లు. ప్రజలు తమ విశ్వాసంలో ఎదుగునట్లు. బాల్మీకి, మాలి, కుమ్హార్, మహాసా మరియు ధనక్ చర్చిలలో పరిచర్య కొరకు మరియు విశ్వాసుల క్రమంగా హాజరవుతూ క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా అంగీకరించడానికి.

## రాజస్థాన్

## ఖేర్వాడా / బిలాడియా

### దేవు భాయ్ గంగాజు భాయ్ & భోయా జాము బెన్

28 మంది క్రీస్తును అంగీకరించి సంఘంలో చేరారు. మధుగడ గ్రామంలో కొత్త ఆరాధన బృందం ప్రారంభించబడింది. ఊస్లో, నారాయణబా మరియు అమర్‌పురా గ్రామాలలో సువార్త ప్రకటన జరుగగా చాలామంది చివరి వరకు సువార్తను విన్నారు. 30 మంది ప్రార్థనల కోసం అభ్యర్థించారు. చాలా మంది రోగులు ప్రార్థన కోసం వచ్చారు. ప్రభువు కృపతో టిబి నుంచి నీలేష్ కోలుకోగా, పక్షవాతం నుంచి జీవీ కోలుకుంటున్నాడు.

అన్ని గ్రామాలలో వ్యతిరేకత కారణంగా విశ్వాసులు చర్చికి రావడానికి ఇష్టపడుట లేదు. విశ్వాసులు ఆత్మీయంగా బలపడాలి. గత 8 నెలలుగా రక్తస్రావం సమస్యతో బాధపడుతున్న రీనా కొరకు. ఊడపెడ గ్రామానికి చెందిన కృష్ణ తన ఆకస్మిక చెవుటితనం నుండి కోలుకున్నాడు. మన్సు, దీపిక, హంజా మరియు సమస్‌లు టిబి నుండి స్వస్థత కొరకు. మధుగామడ గ్రామంలో ప్రారంభించిన ఆరాధన కేంద్రం కొరకు.

నవంబర్ 6

బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

## హనుమాన్‌ఘర్

### ముధవతు రాజు & ఝూన్సీ

ఇద్దరు యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించారు. ప్రార్థనల కారణంగా కిరీష్ కుటుంబం చాలా సంవత్సరాల తర్వాత ఒక బిడ్డతో ఆశీర్వదించబడ్డారు. ఈ ప్రాంతంలో యువకుల మధ్య జరిగిన గొడవలను పరిష్కరించేందుకు దేవుడు రప్పిసింగ్ అనే గ్రామ పెద్దను ఉపయోగించుకున్నాడు. రమేష్‌కి కొత్త వ్యాపారం చేయడానికి దేవుడు సహాయం చేశాడు. పాల్దేవ్ కుటుంబంలోని గందరగోళ పరిస్థితులను తీసివేసి దేవుడు శాంతిని అనుగ్రహించాడు, అతను ఉపవాసం ఉండి ప్రార్థన ద్వారా దానిని పొందుకున్నాడు.

పేగు ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న జక్సర్ స్వస్థత కోసం. మల్కిత్‌సింగ్ మరియు ప్రేమ్‌జిత్ సింగ్ మాదకద్రవ్యాల వ్యసనం నుండి బయటపడాలి. సువార్త ప్రకటనకు ఆసక్తి చూపని మన్‌ప్రాస్ చర్చి పెద్దలు మరియు విశ్వాసుల హృదయాలలో మార్పు కొరకు.

## సమ్రానియ

### మీనుగ అడెప్ప & రాంపురం పెద్దక్క

9 మంది వ్యక్తులు యేసును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. నిర్వహించిన యువజన సభలో 28 మంది యువకులు పాల్గొని సాక్ష్య జీవితాన్ని గడపాలని, సువార్త ప్రకటన చేయాలని సిద్ధపడ్డారు. 65 మంది తమ సొంత ప్రజల రక్షణకు ప్రార్థిస్తూ 2 రోజుల ఉపవాస ప్రార్థనలో పాల్గొన్నారు. 3 గ్రామాల్లో సీకర్స్ క్యాంపులు నిర్వహించారు.

సికారి చర్చ్ పెద్దల పశ్చాత్తాపం కోసం, అర్పణ డబ్బును తన వద్ద ఉంచుకుని, అది తనదని చెప్పుకుంటున్నారు. పాము కాటుతో చనిపోయిన చిన్నారి తండ్రి కాళూభాయ్‌ను ప్రభువు ఆదరించునట్లు. బైకా బరేలా కిడ్నీ స్టోన్ నుండి స్వస్థత కొరకు. పరిచర్యకు క్రమం తప్పకుండా సహాయపడే కైలాష్ కోసం.

## ఝున్‌ఝును

### అరుల్‌రాజ్ ఎబెనెజర్ & డెబోరా రోస్లిన్

క్యాన్సర్ 4 వ దశతో పోరాడుతున్న షర్మిల యొక్క కుమార్తెతో సువార్త పంచుకోవడం జరిగింది. విశ్వాసులైన శీతల్ మరియు భాగ్యశ్రీ ఆత్మీయంగా ఎదుగుతున్నారు. ఆన్‌లైన్ టీన్స్ బైబిల్ క్లబ్‌లో క్రమం తప్పకుండా పాల్గొనే 9 మంది టీనేజర్‌లు వారి విశ్వాసాన్ని పెంచుకోవడానికి. ప్రార్థనల ద్వారా తన జీవితంలో గొప్ప పరివర్తనను చూపించిన రాజేష్. మా పాఠశాలలోని సహోద్యోగులకు సువార్త ప్రకటించుచుండగా వారి మారుమనస్సు కొరకు.

వేము బైబిలు అధ్యయనాన్ని నిర్వహిస్తున్న సంఘంలోని యువకులు, వారి జీవనోపాధికి మంచి ఉద్యోగాలను పొందగలిగేలా. కోమల్ మంచి విశ్వాసియైన జీవిత భాగస్వామిని పొందుకునేలా. పిల్లలు సండే స్కూల్‌పై ఎలాంటి ఆసక్తిని కనబరచని పిల్లలు హృదయాలలో మార్పు కొరకు. విశ్వాసంలో వెనుకు వెళ్ళిన కమల్ సింగ్, కౌశిక్ మరియు అమిత్ కుటుంబాల పశ్చాత్తాపం కొరకు.




Happy Birthday

బాలసుబ్రమణియన్

## అల్వార్ హోం

### కె. బంగారు నాయుడు & అనురాధ

6 గురు వ్యక్తులు ప్రభువును అంగీకరించారు. రాత్రి సమావేశాలు, ఫిల్మ్ పరిచర్య, మహిళలు మరియు పిల్లల శిబిరాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. దులాయెడ గ్రామానికి చెందిన మనోజ్ సువార్త పట్ల ఆసక్తి చూపుతున్నాడు. 3 రోజుల ఉపవాస ప్రార్థన ఆశీర్వాదకరంగా జరిగింది. జయరాం, సరోజ మరియు సీమ దురాత్మబారి నుండి విడిపించబడ్డారు.

కండిగ గ్రామానికి చెందిన ఆశా, కాజల్, రాధ మరియు పూనమ్ తిరిగి విశ్వాసంలోకి రావాలని. ప్రమాదంలో మెడ ఎముక విరిగిన ఫుల్చంద్ త్వరలో కోలుకునేటట్లు. రాజ్‌కుమార్ ఇద్దరు కొడుకులకు మంచి ఉద్యోగాల కోసం. దర్శన్‌సింగ్ మానసిక వ్యాధి, రమేషు క్యాన్సర్, కాళోభాయ్కు టిబి నుండి స్వస్థత కొరకు.

## ఉత్తరాఖండ్

## బాజ్‌పూర్

### క్రిస్టియన్ ప్రకాష్ & సుమిత్ర బెన్

సీతాపూర్, శాంతిపూర్ గ్రామాల్లో కొత్త ఆరాధన బృందాలు ఏర్పడ్డాయి. సుందర్‌లాలా నిర్మాణ స్థలంలో 2 వ అంతస్తు నుండి పడిపోయినప్పుడు దేవుడు రక్షించాడు. భస్సీగా దురాత్మబారి నుండి విడుదల పొందాడు. ప్రేమ్ భాయ్ ప్రార్థన ద్వారా తన చూపును తిరిగి పొందాడు.

కాసిని బెన్ శ్వాసకోశ సమస్య నుండి కోలుకోవాలని. విశ్వాసియైన జీవిత భాగస్వామిని పూజ పొందుకునేటట్లు. 16 ఏళ్ల ఆశిష్‌కు మాదకద్రవ్య వ్యసనం నుండి విడుదల పొందేట్లు. పదే పదే కాలాజర్ అనే ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న వినోద్ కోసం.

## నానక్‌మట్ట

### వి. రామసామి జెరోం & ఆంటోని రాజం

6 గురు తమ జీవితాలను క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. జిత్ సింగ్ హెర్నియా నుండి పూర్తిగా కోలుకున్నాడు.. కొత్త పాల ఉత్పత్తుల దుకాణాన్ని తెరవడానికి దేవుడు సత్వింధర్‌కు సహాయం చేశాడు. పురుగుల మందు పిచికారీ చేస్తుండగా శివాని స్పృహతప్పి పడిపోయి ఆస్పత్రిలో చేరగా ప్రభువు ఆమెను స్వస్థతపరిచాడు. సుందర్ కాలనీలోని విశ్వాసులు నిరంతర అణచివేత తర్వాత కూడా వారి విశ్వాసంలో బలంగా ఉన్నారు.

రెండు చేతులకు గడ్డలు ఏర్పడి, పని చేయలేక, తిండి కూడా తినలేని సింఘార్ సింగ్ వైద్యం కోసం. పెళ్లయి 8 ఏళ్లయినా సంతానం లేని గురుప్రీత్ సింగ్ – మంజిత్ గౌర్ దంపతుల కొరకు. రాజీవ్ పేగు క్యాన్సర్ నుండి కోలుకోవడానికి. దుష్టశక్తుల నుండి లఖ్విత్ సింగ్ విడుదల కొరకు.

## నవంబర్ 8

శుక్రవారం

## దినేష్‌పూర్

### శివ కుమార్ & సుశీల మార్గ్

5 గురు వ్యక్తులు ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. ప్రార్థన వల్ల గీతకు బిడ్డ పుట్టింది. ప్రార్థన మరియు చికిత్స తర్వాత ఓంప్రక్ష్ తిరిగి చూపు పొందాడు. విశ్వాసుల ప్రార్థనల ద్వారా తేజబాజాపై తప్పుడు కేసులో న్యాయం జరిగింది.

రెండుసార్లు గుండెపోటువచ్చిన చర్చి పెద్ద రాజ్ రాణి పూర్తిగా కోలుకునేటట్లు. సువార్త విన్న పరమజీత్ కుటుంబం మారుమనస్సు కొరకు. ఉద్యోగం కోసం వలస వెళ్లిన బబ్లూ మరియు అనార్కలి కుటుంబాల కాపుదల మరియు వారి విశ్వాసంలో బలంగా ఉండటానికి. మద్యం వ్యాపారం చేసిన మాన్‌సింగ్ కుటుంబానికి దేవుడు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించాలి. అప్పుడే పుట్టిన బిడ్డను కోల్పోయిన కాజల్ కౌర్ కుటుంబం ఆదరణ కొరకు.

# ఉత్తర ప్రదేశ్

## జలౌన్

### రాకేష్ రతీలాల్ గావిత్ & ఇర్గార్ రేష్మా మారుతి

సువార్త ఒక గ్రామంలో ప్రకటించబడింది. ఒక కొత్త నిబంధన ఇవ్వబడింది. 4 వ్యక్తులు క్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. గృహ సందర్శనలు మరియు ఫాలోఅప్ పరిచర్య ద్వారా వ్యక్తిగత సువార్త ప్రకటన జరిగింది. విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. భగవాన్‌పురా మరియు గోరుబ్‌పురాలో విశ్వాసుల కూడికలు సంఖ్యలో మరియు క్రీస్తులో పెరుగుతున్నాయి. సువార్త ప్రకటనకు అనేక అడ్డంకులు ఎదురౌతున్నప్పటికీ మన పరిచర్యలో ప్రార్థనల ద్వారా ఇప్పటికీ అద్భుతాలు జరుగుతున్నాయి. మొంగ్రేల్ గ్రామంలో కొత్త ఆరాధన బృందం ప్రారంభమైంది.

సువార్త ప్రకటించడానికి ప్రభువు తలుపులు తెరిచేందుకు. కాలేయంలో వాపుతో బాధపడుతున్న చాహత్ వైద్యం కొరకు. నరేంద్ మరియు రాంబాబదూర్ కుటుంబంలో సమస్యలు పరిష్కరించబడి శాంతి పొందుకునేటట్లు.

## సికంద్రా

### పచియా భాయ్ & సవితా బెన్

ఒక గ్రామంలో నిర్వహించిన ఔట్‌రీచ్ పరిచర్య మరియు 15 గ్రామాల్లో విజయవంతంగా నిర్వహించబడిన ఫాలో అప్ పరిచర్య. 4 గ్రామాలలో కొనసాగుతున్న బైబిల్ అధ్యయనం ప్రజలు ఆధ్యాత్మికంగా ఎదగడానికి సహాయపడుతుంది. నాంతు గ్రామానికి చెందిన సతీష్ అనే వ్యక్తి కిడ్నీలో రాళ్ల కారణంగా మూత్ర విసర్జన సరిగా జరగనందున శస్త్రచికిత్స ద్వారా తొలగించేందుకు ప్రభువు సహాయం చేశారు. చర్చి నిర్మాణం విజయవంతంగా పూర్తయింది. రాంపాల్ కుటుంబం, జితేంద్ర మరియు ఆకాష్‌లకు సువార్త పట్ల ఆసక్తి ఉంది.

సువార్తపై ఆసక్తి ఉన్న కుటుంబాలు ధైర్యంగా తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకునేలా. నినోప్రా, నాంతు, లాడ్‌పూర్ గ్రామాల్లో ప్రారంభం కానున్న ఆరాధన కోసం. అనారోగ్యానికి గురైన ధర్మేంద్రకు కొరకు, మాన్సింగ్ పక్షవాతం నుంచి స్వస్థత కొరకు.




Happy Birthday

జె. చెల్లదురై, జెరాల్డ్ గ్జేవియర్

## ఫీల్డ్ రీసెర్చ్ అండ్ డాక్యుమెంటేషన్

### ఎడ్వర్డ్ జెబాసింగ్ & ఆగ్నెస్,మసిలామణి

5 గురు రిటైర్డ్ మిషనరీలను ఇంటర్వ్యూ చేసి వీడియో డాక్యుమెంటేషన్ చేయబడింది. ఆంధ్ర రాష్ట్రం ముంపునకు గురై రైళ్లు రద్దయినా అనుకున్న పరిచర్య దేవుడి దయ వల్ల అడ్డంకి లేకుండా జరిగింది. బెల్దిహా ఫీల్డ్‌లోని గోండ్‌పాడు చర్చి మరియు తమిళనాడులోని తాలి చర్చి చరిత్రను వ్రాయడానికి దేవుడు మాకు సహాయం చేశాడు. మా సీనియర్ మిషనరీ రెవ. వి. థామస్ మరియు స్థానిక సువార్తికుడు శ్రీ. పేతురు మునియప్ప ఈ చర్చి చరిత్ర సంకలనానికి సహకరించారు.

యూపీలోని మధురకు చెందిన 5 మంది, హసియాబాద్‌కు చెందిన 4 మందిని మతమార్పిడి నిరోధక చట్టం కింద రిమాండ్‌కు తరలించారు. ఈ రాష్ట్రంలో పనిచేస్తున్న మిషనరీలందరినీ మరియు ఆ అణచివేతదారులను పశ్చాత్తాపపడేలా దేవుడు రక్షించాలి. గొంతు సమస్య నుండి రెవ. వి. థామస్ మరియు మతిమరుపు నుండి హెప్సీ పాల్ రంగనాథన్‌ను దేవుడు స్వస్థపరచునట్లు. ఎఫ్ఎంపిపి యొక్క డేటా మరియు డాక్యుమెంటేషన్‌లను శాశ్వతంగా భద్రపరచుటకు దేవుని సహాయం కొరకు. యెలచంతిరం చర్చి చరిత్రను సంకలనం చేయడానికి మరియు తాలి ఫీల్డ్ చరిత్రను తమిళంలోకి అనువదించడానికి దేవుని సహాయం కొరకు. చర్చి చరిత్రను డాక్యుమెంట్ చేస్తున్నప్పుడు అవసరమైన అన్ని పత్రాలను పొందడానికి.

## మధ్యప్రదేశ

## ఖర్గోన్

### బినిత్ ప్రసాద్ బర్ధన్ & అమోజితా బినిత్

కడుపులో గడ్డతో బాధపడుతున్న చిప్పురా గ్రామానికి చెందిన బహదూర్ భాయ్ ప్రార్థనల ద్వారా స్వస్థత పొందారు. మంగళ్ బేడ గ్రామంలో జరిగిన సువార్త ప్రకటన ఫలవంతమైంది. విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలు కార్యక్రమంలో 8 మంది వ్యక్తులు క్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. తులియా గ్రామంలో 5 సంవత్సరాలుగా తీవ్రమైన కాలు నొప్పితో బాధపడుతున్న మహిళ కోసం ప్రార్థించగా స్వస్థత పొందింది. నయానగర్ గ్రామానికి చెందిన శివాని అనే యువతి విద్యుదాఘాతానికి గురవ్వగా ప్రార్థన ద్వాఆ దేవుడు ఆమెను తిరిగి ఆరోగ్యంగా పునరుద్ధరించాడు. జునాపాని నవల్‌పూర్, బాదల్ పురా గ్రామాల్లో నూతన సమావేశాలు ప్రారంభమయ్యాయి.

జగన్నాథ్‌పూర్ గ్రామంలో మా సమావేశాల పునరుద్ధరణ కోసం. నీప్పి గ్రామానికి చెందిన నోఖా దురాత్మ నుండి విముక్తి పొందడం కోసం, తులియా గ్రామానికి చెందిన చయ్య తలలో పుండు నుండి, సారథి చెవుడు నుండి మరియు సంజయ్ మరియు రేష్మ మూర్ఛ నుండి స్వస్థత కొరకు. మద్యానికి బానిసైన దినేష్, మాయల భర్తల విడదుల కొరకు. గుంఘూరు గ్రామంలో పరిచర్య కోసం దేవుడు తలుపులు తెరిచేందుకు. దినేష్ తండ్రి క్రైస్తవ విశ్వాసాన్ని వ్యతిరేకించడం మానేయాలని, జువాన్ సింగ్ కొడుకు మరియు సోదరులు రక్షణ పొందాలని. అనేక మంది ఆత్మలను క్రీస్తు వద్దకు తీసుకురావడానికి దేవుడు పప్పు భాయ్ కుటుంబాన్ని ఉపయోగించుకొనునట్లు.

## నవంబర్ 10
ఆదివారం

### కడౌరా

**బిమల్ చంద్ర ముర్ము & చితమణి ముర్ము**

3 గ్రామాలలో 90 మంది సువార్త విన్నారు. ప్రేమ, సుమన్, వినోద్ కుమార్ మరియు మాంజ్ వివిధ వ్యాధుల నుండి స్వస్థత పొందారు. బచ్రోలి ప్రార్థనా బృందానికి కొత్తగా వచ్చిన వ్యక్తి జోడించబడ్డారు. సమితి మీట్, బచ్రోలిలో ఒక రాత్రి మీట్ మరియు మూడు విలేజ్ ఔట్రీచ్ మినిస్ట్రీ జరిగింది. 4 నెలలకు పైగా చర్చి ప్రార్థనలు ద్వారా శ్రీకాన్ సరైన జీవిత భాగస్వామిని పొందుకున్నాడు.

విశ్వాసులు తమ విశ్వాసం మరియు ఆధ్యాత్మిక పరిపక్వతలో వృద్ధి చెందడానికి. ప్రణాళికాబద్ధమైన యువజన సమ్మేళనం, మహిళల సమావేశం మరియు చర్చి పెద్దల సమావేశాలు ఆటంకాల లేకుండా నిర్వహించబడునట్లు. సరిత సురక్షిత డెలివరీ కోసం,

### మోరెనా

**హోసియల్ నాయక్ & గీతాంజలి**

గత 20 సం॥లుగా దురాత్మ నుండి బాధింపబడుతున్న గ్రామానికి చెందిన గుడి విడుదల పొందింది. సాతాను దాడి కారణంగా మూగగా ఉన్న ఆమె కుమార్తె సునీత కూడా ప్రార్థనల ద్వారా విముక్తి పొందింది. చేట గ్రామానికి చెందిన రామేత్‌కు నడుము భాగంలో ఏర్పడిన గడ్డ నుండి పూర్తి వైద్యం పొందాడు. విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలు కార్యక్రమంలో 12 మంది వ్యక్తులు క్రీస్తు యేసును తమ ప్రభువు మరియు రక్షకునిగా ఒప్పుకున్నారు.

దురాత్మ ప్రభావంతో బాధపడుతున్న మునలాల్ సోదరి విడుదల మరియు మునలాల్ మారుమనస్సు కోసం. గోత్ గ్రామానికి చెందిన కలాషి దురాత్మ నుండి విముక్తి పొందటానికి మరియు ఆమె భర్త క్రీస్తులో రక్షింపబడటానికి. కవిత మరియు షీమా తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోనేటట్లు.

## బీహార్

### చతాపూర్

**పవార్ దినేష్ & భారుడే చిలాబాయి**

2 కొత్త గ్రామాలలో 250 మంది ప్రజలు సువార్తను విన్నారు. వలస కూలీలు క్షేమంగా స్వస్థలానికి చేరుకున్నారు. పేదరికంలో ఉన్న మనీషాకు విరిగిన కాలుకు వైద్యం కోసం దేవుడు ఆర్థిక అవసరాన్ని తీర్చాడు. ప్రణాళిక ప్రకారం ప్రోగ్రాంలు సమస్య లేకుండా చక్కగా సాగాయి.

కొత్త గ్రామం త్రివేణిగంజ్‌లో మరిన్ని కొత్త పరిచయాలను పొందడానికి. చాలా మంది స్వచ్ఛంద సేవకులు ప్రభువు కోసం తమ ప్రజలను చేరుకోవడం కొరకు. పాపు రిషిదేవ్ మద్య వ్యసనం నుండి విముక్తి పొందాలి. థైరాయిడ్ సమస్య నుండి రంజన్ దేవిని స్వస్థత కొరకు. రిషిదేవ్ పైల్స్ నుండి స్వస్థత కొరకు, ఐదేళ్ల క్రితం మహారాష్ట్రకు వెళ్ళిన అభిషేక్ ఇంటికి క్షేమంగా వచ్చేందుకు.

## నవంబర్ 11 సోమవారం

### Happy Birthday

కందికుప్ప ఇశ్రాయేల్, శ్రీమతి ప్రేమలత సురేష్ మాల్తో,
శ్రీమతి జాయ్ బెల్లా ఇవాంజిలిన్ సునీల్,
శ్రీమతి ఏంజెల్ రాజ్ ఆల్బర్ట్

## జార్ఖండ్

### జామ

### మున్నా మోహిందీయార్ & సుమితాదాస్

13 కొత్త గ్రామాలలో సుమారు 2000 మందికి సువార్త ప్రకటన జరిగింది. వారిలో 23 మంది విశ్వాసులుగా మారడానికి ప్రభువు సహాయం చేశారు. 2 చర్చిల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు జరిగాయి. సువార్త పంచుకోవడం పట్ల 7 కుటుంబాలు సానుకూలంగా స్పందిస్తున్నాయి. మన విశ్వాసులలో చాలామంది ప్రార్థన ద్వారా వివిధ రకాల అనారోగ్యాల నుండి స్వస్థత పొందారు.

విశ్వాసం యొక్క రాబోయే బహిరంగ ఒప్పుకోలు కార్యక్రమం కోసం మరియు ఎదరయ్యే ప్రతి అడ్డంకిని అధిగమించడానికి విశ్వాసంతో ముందుకు సాగడానికి ప్రభువు సహాయం కొరకు. కంటిచూపు కోల్పోయిన కన్హై మరాండీకి స్వస్థత కొరకు. చిన్న ప్రార్థన సెల్ సమూహాలు సమర్థవంతంగా పనిచేయడానికి. ప్రణాళికాబద్ధమైన 3 విబిఎస్ క్యాంపుల కోసం. మూడు సువార్తికుల కుటుంబాల భద్రత మరియు రక్షణ కోసం.

### చోటాఘుగిరి

### శాంతకుమార్ సుధాహరన్ (రిటైర్డ్)& ఫ్లోరెన్స్

నిర్వహించిన సువార్తికుల శిక్షణ కార్యక్రమం హాజరైన వారందరికీ ఆశీర్వాదకరమైంది. మూడు రోజులపాటు నిర్వహించిన ఉపవాస ప్రార్థనలో దాదాపు 400 మంది పాల్గొన్నారు. భగయలో పూర్తయిన ఇంటి పునరుద్ధరణ. సమృద్ధిగా వర్షపాతాన్ని దేవుడు ఈ ప్రాంతానికి అందించాడు. మా మిషనరీలు మరియు స్థానిక సువార్తికుల ఆరోగ్యం మరియు రక్షణను బట్టి.

హాస్టల్ పిల్లలను మరియు మా పరిచర్యను చూసుకోవడానికి భగయుకు మా కొత్త నియామకం కోసం. చోటాఘూగ్రిలో శిబిరానికి హాజరైన పిల్లలు ప్రభువులో ఎదగడానికి. విబిఎస్ శిక్షణా కార్యక్రమం నుండి శిక్షణ పొందినవారు వారి కొరకు. స్థానిక సువార్తికుడు సుజిత్ కిస్కు మహిమలో చేర్చబడగా విడిచివెళ్ళిన భార్య మరియు ముగ్గురు కుమార్తెల ఆదరణ మరియు భవిష్యత్తు కొరకు.

## ప్రభువు నా రక్షకుడు!

గుజరాత్‌లోని కవంత్ ఫీల్డ్‌లోని కలవాలి గ్రామానికి చెందిన ప్రవీణ్ భాయ్ ఇటీవలే యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించాడు. కొద్దిరోజుల క్రితం ద్విచక్ర వాహనం ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నడవలేని స్థితిలో ఉన్నాడు. అతని ముగ్గురు సోదరులు ఇలాంటి ప్రమాదాలలో మరణించడంతో, అతను కూడా బతకడని గ్రామస్థులు నమ్మారు. అయినా ప్రవీణ్ భాయ్ విశ్వాసంతో ప్రార్థనలు కొనసాగించాడు. దేవుడు అతని ప్రార్థనలను విని అతనికి పూర్తి స్వస్థతను దయచేశాడు. ఇప్పుడు, అతను బాగా నడుస్తాడు మరియు పని చేస్తున్నాడు. దేవుని అద్భుత స్పర్శను అనుభవించిన ప్రవీణ్ భాయ్ గ్రామస్తుల ముందు ప్రత్యక్ష సాక్ష్యం. హల్లెలూయా!

**నవంబర్ 12**
మంగళవారం

## Happy Birthday

పి. శంకర్

## గంగుపడ బాలికల హోం

### ఎ.ఎవెలిన్ ప్యాకియా & ఎస్తేర్ సావిత్రి

9 మంది బాలికలు ప్రవేశ పరీక్ష రాయడానికి వీలు కల్పించినందుకు. టిబికి మందులు తీసుకుంటున్న అన్నా, సోనాలి ఆరోగ్యంగా ఉన్నారు. భారీ వర్షాల మధ్య మా ఇంటికి ప్రభువు రక్షణను బట్టి. తీవ్రమైన అనారోగ్యం నుండి 5 మంది అమ్మాయిలు సకాలంలో వైద్యం పొందగల్గారు. మా సిబ్బందిలో ఒకరు జార్కండ్ రాష్ట్ర ఎస్‌సిఇ పరీక్షలో మంచి స్కోర్ సాధించునట్లు.

తరచుగా కడుపు సంబంధిత వ్యాధులతో బాధపడే మరియం కొరకు. చదువులో వెనుకబడిన అమ్మాయిలు చేతి, రాబిన్, సుక్రుమున్ని, జెని, రేష్మీ మేసలు కొరకు. వివాదంలో జైలుకెళ్లిన సజ్ని, ప్రేమి, మమత, రూత్ మున్నిల తండ్రులు పశ్చాత్తాపపడి విడుదలయ్యేందుకు. మన ఆడపిల్లల్లో కొందరు విడిపోయిన కుటుంబాల నుండి వచ్చి తమను తాము రక్షించుకోలేకపోతున్నారు మరియు వారి భవిష్యత్తు కోసం. విబిఎస్ కార్యక్రమం వారి ఆధ్యాత్మిక జీవితాలకు గొప్ప ఆశీర్వాదంగా ఉండేటట్లు.

## తీన్‌పహార్

### నెహెమ్యా & అనామిక

మన విశ్వాసి కుష్బు ఇంట్లోకి ప్రవేశించిన విషసర్పం నుండి దేవుడి రక్షణను బట్టి. పాలు పితికే సమయంలో ఆవు తన చేతికి తగలడం ద్వారా గాయమైన చార్వా ముండా క్రమంగా కోలుకుంటుంది. అత్వారి ముండా గతంలో తన భార్య మరియు పిల్లలను చర్చి కార్యక్రమాలకు హాజరుకాకుండా వ్యతిరేకించిన వ్యక్తి ఇప్పుడు అన్ని కార్యక్రమాలలో ఆసక్తిగా పాల్గొంటున్నాడు. 3 కుటుంబాలు మమ్మల్ని మరియు విశ్వాసులను వారి ఇళ్లలో ఉపవాస ప్రార్థనలకు ఆహ్వానించాయి. కొత్తగా ఎంపిక చేయబడిన 9 మంది చర్చి పెద్దలు, సమ్మేళనాలు మంచి జరుగుతున్నాయి. వృద్ధుల శిక్షణ, మహిళల సభ, యువజన సభ, ఉపవాస ప్రార్థనలు, వి.సి.సి.విమ్లా కుంజూర్ భర్త మద్యపాన వ్యసనం నుండి విడుదల చేయబడ్డాడు. రాజేంద్ర ముండా, రింకీ ముండా, గమాలియా టిర్కీ కుటుంబాలకు వారి కుటుంబాల్లో సమస్యలు వారి విశ్వాసాన్ని ప్రభావితం చేస్తుండగా వారు అడ్డంకులను అధిగమించడానికి ప్రభువు సహాయం కొరకు. హాస్టళ్లలో చేరిన కొత్త పిల్లలు ఆధ్యాత్మిక క్రమశిక్షణ మరియు కొత్త వాతావరణానికి అలవాటు పడునట్లు. ఈ సాగు కాలంలో ప్రభువు విశ్వాసులకు మంచి పంటను మాత్రమే కాకుండా వారి ఆత్మీయ ఎదుగుదల కొరకు




ఉపవాస ప్రార్థన దినం

Happy Birthday

అనీల్‌భాయ్ గవిట్

## మాండ్రో

### హిజామ్ కెన్నెడీ సింగ్ & హెుజామ్ లిన్తోయిబి చాను

దాదాపు 2000 మంది వ్యక్తులు 2 గ్రామాలలో సువార్త విన్నారు. 5 గురు వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. మాఘి, బాలాజోర్‌లలో చర్చి నిర్మాణం సాఫీగా సాగుతోంది. కాంతిహార్ మరియు మణిహరి గ్రామాలలో స్కిట్స్ ద్వారా ప్రకటించిన సువార్తకు మంచి స్పందన లభించినందుకు. 2 కుటుంబాలు యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నాయి. మార్గలీనా టుడు మరియు మార్తా సోరెన్‌లు విషపూరితమైన పాము నుండి ప్రభువు వారిని రక్షించారు.

రెండు చోట్ల చర్చి నిర్మాణాలు త్వరగా పూర్తి చేయబడాలి. ఉపవాస ప్రార్థనలకు హాజరయ్యే వారు ఆత్మీయంగా బలపడునట్లు. బైబిల్ అధ్యయన సమూహాలు మరియు ఇతర ఆధ్యాత్మిక సమావేశాలు విశ్వాసులకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు. హపోన్ మరాండి క్యాన్సర్ నుండి స్వస్థత పొందేందుకు. రంబుని (మహిది), బోర్టోలా, దియారా (పుల్బారియా) మరియు సిమారా గ్రామాల సమ్మేళనాల కోసం చర్చిలను నిర్మించే చొరవ కోసం.

## రాంఘర్

### ఎల్. బైట్ & కిమ్ బైట్

32 మంది యేసుక్రీస్తును అంగీకరించారు. ప్రభువు దయతో కింద్వట్‌గూడ గ్రామ చర్చి నిర్మాణం పూర్తయింది. రాణి సోరెన్ పాము కాటు నుండి మరియు సివ్లాల్ కిడ్నీ స్టోన్ నుండి కోలుకున్నారు. ఆదివారం విబిఎస్ ఉపాధ్యాయుల శిక్షణ మరియు ఆత్మ విజేత శిబిరాలు ఆశీర్వాదకరమయ్యాయి.

రియల్డీ, అష్నా, మల్నా, గరుడి గ్రామాలలో చర్చిలు నిర్మించేందుకు భూములు సేకరణ కొరకు. పక్షవాతం నుండి రాంసోగ్ ముర్ము ని మరియు చేతబడి ప్రభావం నుండి జాత్రు టుడును స్వస్థత కొరకు. సురేందర్ దురాత్మబారి నుండి విడుదల కొరకు.

## స్వస్థపరచే దేవుడు!

రాజస్థాన్‌లోని ఇడ్లిబోర్ జిల్లాలోని తేరువార మిషన్‌లోని కొత్త గ్రామమైన మదుకందలో సువార్త ప్రకటన జరిగింది. చాలామంది మొదటిసారి సువార్తను విన్నారు మరియు యేసుక్రీస్తును విశ్వసించడం ప్రారంభించారు. గ్రామానికి చెందిన మమతా బెన్ అనే సహోదరి కొన్నేళ్లుగా స్త్రీ జననేంద్రియ సమస్యతో బాధపడుతూ వైద్యం చేయించుకున్నా ఫలితం లేకపోయింది. ఆమె తన గ్రామంలో సువార్త ప్రకటిస్తున్న మా మిషనరీని తన కోసం ప్రార్థించమని కోరింది. ఆమె కొరకు ప్రార్థించి, యేసు గురించి చెప్పి, ఆమెను ఇంటికి పంపించారు. రెండు రోజుల్లో, ఆమె డిశ్చార్జ్ పూర్తిగా ఆగిపోయింది. మమత యేసుక్రీస్తును అంగీకరించింది మరియు ఇప్పుడు గ్రామంలో తన సాక్ష్యాన్ని పంచుకుంటుంది, ఆరాధనకు అనేకమందిని తీసుకువస్తుంది. దేవునికే మహిమ కలుగును గాక!




Happy Birthday

రంజిత్ జేమ్స్, సి.హెచ్. జాన్, శ్రీమతి జెలిన్ శంకర్, మహేశ్వరి రెబక్కా వల్వి దీనా ధన

## చందోపని

### జాకబ్ జ్ఞానపండితన్ & శాంతి

31 గ్రామాలలో ఔట్‌రీచ్ ఫాలో-అప్ మినిస్ట్రీ ద్వారా 129 మందికి సువార్త ప్రకటించబడింది. 3 చోట్ల జీసస్ ఫిల్మ్ ప్రదర్శించారు. బాగ్జోపా గ్రామానికి చెందిన పూలో దేవి మరియు ఝరి యాపాని గ్రామానికి చెందిన సిమా దేవి క్రమంగా చర్చికి హాజరవుతూ క్రీస్తును విశ్వసించడం ప్రారంభించారు. జరియాపాని గ్రామానికి చెందిన లక్ష్మణ్ రాయ్ సువార్తపై ఆసక్తిని కనబరుస్తున్నందున మారుమనస్సు కొరకు.

జీసస్ ఫిల్మ్ చూసిన వారి మారుమనస్స కొరకు. రోహన్ రాయ్ కుటుంబం, సిమా దేబి, పూలో దేబి, కళావతియా దేవి, లక్ష్మణ్ రాయ్, శంకర్ రాయ్ కుటుంబ సభ్యులు క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. ఈ సంవత్సరాంతంలో జరగనున్న జార్ఖండ్ ఎన్నికల్లో దేవుడి సంకల్పం కొరకు. ప్రేమ్ కుమార్ పొగాకు ప్రభావంతో ప్రభువులో తన విశ్వాసం నుండి వెనక్కు వెళ్ళిపోయాడు. రాంచీలో పిజి కోర్సును అభ్యసిస్తున్న మిషనరీ కుమార్తె జెనీ కొరకు.

## అమరపద

### వ్యాసుబాబు & సౌందర్య రేఖ

23 గ్రామాలలో సువార్త ప్రకటన జరిగింది. దాదాపు 3775 మంది సువార్తను విన్నారు. వారిలో 18 మంది ప్రభువును అంగీకరించారు. శ్రోతలకు 12 బైబిళ్లు పంపిణీ చేశాము. డంబర్‌సీర్‌లో చర్చి నిర్మాణానికి స్పాన్సర్‌షిప్ లభించినందుకు మరియు త్వరలో పనులు ప్రారంభించేందుకు. ఒకప్పుడు విశ్వాసులను పీడించే సల్పాత్ర గ్రామానికి చెందిన బినాజ్ మరాండీకి ఇప్పుడు తానూ విశ్వాసిగా మారాడు.

సువార్త పట్ల సానుకూలంగా ఉన్న కమర్దిహాకు చెందిన సంతోష్ హెంబ్రోమ్ కుటుంబం మరియు సల్పాత్ర గ్రామానికి చెందిన బిర్సునాథ్ తుడు, క్రీస్తు ప్రభువును అంగీకరించడానికి. రుషీలాల్ హెంబ్రోమ్, సుశీల హన్స్డా, జే ముర్ము, మిరు హెంబ్రోమ్ మరియు జునాస్ హెంబ్రోమ్ వారి అనారోగ్యం నుండి స్వస్థత పొందేందుకు. కుస్కుట్ట, పోల్మా, డుంబార్బిట్ట, మలికింత మరియు జోజోటోల గ్రామాలలో సువార్త కోసం దేవుడు ద్వారాలు తెరుచునట్లు. విశ్వాసులు దేవుని వాక్యంలో ఎదుగుతూ మరియు తప్పుడు బోధలకు ప్రభావితమవకుండునట్లు.

## నవంబర్ 15
శుక్రవారం

### Happy Birthday

శ్రీమతి ఆలిస్ బిసోయ్, శ్రీమతి వసావ సవితాబెన్ పచ్చియాభాయ్

## కడువా

### సుందర్ దుర్రై & రెజిని

బొంటోలా చర్చి నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. కుస్మా చర్చి కాంక్రీట్ పనులు పూర్తయ్యాయి. సమైతోప్ గ్రామంలోని 23 మంది వ్యక్తులు క్రీస్తు యేసుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. మిషనరీ ఇంట్లో 8 అడుగుల పొడవైన పాము ఎదురైనప్పుడు కుటుంబంపై ప్రభువు రక్షణను బట్టి. ఫీల్డ్‌లో 3 రోజుల ఉపవాస ప్రార్థనకు 600 మంది హాజరయ్యారు మరియు తిరుచ్చికి చెందిన డాక్టర్ గాడ్విన్ దేవుని వాక్యాన్ని పంచుకున్నారు.

చోటాగాగ్రి మరియు చూచి గ్రామాలలో ఆధ్యాత్మిక పునరుద్ధరణ కోసం మరియు అనేక మంది ఆత్మలు క్రీస్తు వైపుకు నడిపించబడాలని. మా మిషన్ ఫీల్డ్‌లో పనిచేస్తున్న అనేక మంది మాంత్రికులు మన ప్రభువు యొక్క ప్రేమను తాకడం మరియు రూపాంతరం చెందడం కోసం. శిబిరాలకు హాజరైన పిల్లలు మరియు యువకులు క్రీస్తు కోసం తమ నిర్ణయంలో దృఢంగా ఉండేందుకు మరియు సాక్ష్యమిచ్చే జీవితాలను గడపడానికి. చిన్న సమూహ ప్రార్థనా నాయకుల శిబిరానికి హాజరైన వారు తమ ప్రార్థన సెల్ సభ్యులను లోతైన విశ్వాసంలోకి నడిపించడానికి.

## రాణేశ్వర్

### ఉపదేశ్ కుమార్ & సిఖోతాంగ్ జౌ

27 కొత్త గ్రామాలలో 850 మంది వ్యక్తులు సువార్తను విన్నారు. 4 గురు వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. ఛాతీ నొప్పి నుండి అర్సు మరాండి మరియు ఎబెర్డి సోరెన్‌లకు, శ్వాస సమస్యల నుండి పాత్రస్ ముర్ము కుమారుడు అరుణ్, టైఫాయిడ్ నుండి గాబ్రియేల్ మొహ్లీ, కడుపు వాపు నుండి కరిష్మా మరియు కంటి జబ్బు నుండి పరమేశ్వర్‌లకు వైద్యం కోసం. కేరళకు వెళ్లిన డికు సోరెన్ నెల రోజుల తర్వాత సురక్షితంగా ఇంటికి చేరుకున్నాడు. బోన్‌బారి, పుట్కా, బుగ్నిదుబా, తిలాబాని, సాల్టోలా-స్కుల్టోలా, ముర్గబాని, కవోలియా, కులబతన్, టావోరా, సోనాకోరా మరియు డాటియాలోని కొత్త గ్రామాలలో జీసస్ ఫిల్మ్ ప్రదర్శించగలిగాము.

మిషనరీలను తన గ్రామంలోకి రాకుండా నిషేధించిన బత్కిడి గ్రామ పెద్ద మాంఝీ మనసు మార్చుకునేటట్లు. క్రైస్తవ విశ్వాసాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ వారి మారుమనస్సు కొరకు. విశ్వాసంలో వెనుకకు తిరిగిన రేణుకా కుమారి కోసం. దేవదాస్ తుడు మరియు సంగీతా హన్స్‌డక్, బసంతి సోరెన్ మరియు జోసెఫ్ హెంబ్రోమ్, సరితా సోరెన్ కుటుంబాలకు దేవుడు బిడ్డలను అనుగ్రహించునట్లు.




Happy Birthday

అబ్రహాం థామస్

## రాజమహల్ కమ్యూనిటీ కళాశాల

### స్టాలిన్ జీవా & సెల్వరాణి

ఈ వర్షాకాలంలో వివిధ అనారోగ్యాలు మరియు ప్రమాదాల నుండి మన మిషనరీలు, సిబ్బంది మరియు విద్యార్థులపై రక్షణను బట్టి. మా విద్యార్థులలో 6 మంది తమ 12 వ బోర్డు పరీక్షలకు నమోదు చేసుకున్నారు. ప్రతి నెలా మా కమ్యూనిటీ కళాశాల కోసం దేవుని నమ్మకత్వాన్ని బట్టి. మా ప్రాంగణంలో నిర్ణీత వ్యవధిలో నిర్వహించబడే రాత్రిపూట ప్రార్థనలను బట్టి. చెన్నైలోని ఓ క్లినిక్‌లో తాత్కాలిక ఉద్యోగం సంపాదించిన మా మిషనరీ కుమార్తె రేణి.

విబిఎస్ పరిచర్యలో పాల్గొనేవారు మరియు ఉపాధ్యాయులుగా శిక్షణ పొందినవారు ఈ పరిచర్య ద్వారా ఆశీర్వదించబడాలి. టైలరింగ్ తరగతుల కొత్త బ్యాచ్‌లో చేరిన విద్యార్థుల కోసం, ఈ కోర్సులో సమర్థవంతంగా నైపుణ్యం సాధించడానికి. విద్యార్థులు తమ చదువుపై దృష్టి సారించునట్లు. వివిధ ప్రదేశాలలో పనిచేస్తున్న మా పూర్వ విద్యార్థులు తమ సాక్ష్యపు జీవితాల్లో నమ్మకంగా ఉండేందుకు. మా ప్రాంగణంలో బాల ంర వసతి గృహం మరియు ప్రార్థనా మందిరం నిర్మాణం కోసం అవసరమైన వనరుల కోసం. జగన్నాథ్‌పూర్ ఫీల్డ్‌లో మా ప్రాయోజిత మిషనరీ సురేష్ మాల్టో తన పరిచర్యలో ఫలవంతం కావడానికి.

## పాలము

### ఎ. బర్నబాస్ బ్యూలా & జెబకుమారి

అసమదేఘ గ్రామానికి చెందిన గీతకు అప్పుడే పుట్టిన శిశువుతో సురక్షితంగా వరద నదిని దాటడానికి దేవుని సహాయాన్ని బట్టి. అర్ధరాత్రి దట్టమైన చెట్ల ప్రాంతంలో ప్రసవవేదనకు గురైన శకుంతా దేవి ప్రార్థనల ద్వారా సురక్షితమైన ప్రసవం జరిగింది. ఈ భూములకు సమృద్ధిగా వర్షాలు కురవడం వల్ల పొలాలు బాగా పండించవచ్చు. దూబెల్‌గంజ్ గ్రామంలో ఆదివారం ఆరాధన కార్యక్రమం ప్రారంభమైంది. ప్రభువైన యేసుక్రీస్తును అంగీకరించి, తమ విశ్వాసాన్ని వ్యతిరేకించిన మామగారి మధ్య కూడా దృఢంగా ఉన్న చంద్రాదేవి కుటుంబం. కుటుంబం విశ్వాసంతో కలిసి ఉండేందుకు దేవుడు సహాయం చేశాడు.

కట్టెలు కొట్టడానికి అడవికి వెళ్లి ప్రమాదవశాత్తు గాయపడిన లూలీ దేవి స్వస్థత కోసం. అసందేఘా మరియు బర్వాఖడ్ గ్రామాల ప్రజల భద్రత కోసం, మార్కెట్‌లోకి ప్రవేశించడానికి కొన్నిసార్లు వరదలు వచ్చే నదిని దాటవలసిన పరిస్థితిలో ప్రభుత్వం వంతెన నిర్మాణం చేపట్టాలని. భారతీయ సైన్యంలో చేరాలని లేదా మెడిసిన్‌లో చేరాలని ఆశపడుతున్న విశ్వాసులైన చంద్రన్, సుఖిల్ మరియు సుశీల నమ్మకంతో కష్టపడి పనిచేయాలి. ఈ పరిసరాల్లో ఇప్పటికీ జరుగుతున్న బాల్య వివాహాల ప్రాబల్యం రూపుమాపబడునట్లు.




Happy Birthday
శ్రీమతి హేమలత అబ్రహాం

## దావగొడ్డ హాస్టల్

### జాన్సన్ రాజదురై & వినోదిని జాన్సన్

6000 మొక్కలను పంపిణీ చేసి, మాల్టో యువకులకు వ్యవసాయం, మొక్కలు నాటడం, పశువుల పెంపకం మొదలైన వాటిలో కొత్త మెళకువలు నేర్పించారు. పారంబి, దంబ్రూబిత, పటువాడే మరియు చోటాజారే గ్రామాల పిల్లలకు ప్రాథమిక విద్యను అందిస్తున్నారు.

సండే స్కూల్ పాఠాలను ప్రచురించే ప్రాజెక్ట్ కోసం, 1-3 క్లాసుల విద్యార్థుల కోసం మాల్టో పుస్తకాలు, యువకులకు మార్గదర్శి మరియు ప్రార్థించే గైడ్ పూర్తి తయారుచేయుట పూర్తగునట్లు. వయోజన అక్షరాస్యత కార్యక్రమం ద్వారా చాలా మంది అక్షరాస్యులు అయ్యారు. మద్య వ్యసనపరులకు పునరావాసం కల్పించడంలో సహాయపడే సెషన్ల కోసం, మాల్టో విశ్వాసులైన యువకులకు వ్యవసాయంలో శిక్షణ మరియు చేతివృత్తుల తయారీలో శిక్షణ కొరకు. 1200 మంది చర్చి పెద్దలు వారి స్వంత గ్రామాలలో తగిన జీవనోపాధిని పొందడానికి మరియు వలస వెళ్లవలసిన అవసరం లేకుండునట్లు.

# పశ్చిమ బెంగాల్

## పకువాహాట్

### రామకృష్ణ అంజలి & దేవి బంటుమిల్లి

10 మంది క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. నీమతంగ చర్చిలో 3 రోజులు ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. సిల్దానీ, మానిక్‌పూర్ మరియు తోలిఘాట్ గ్రామాలలో సువార్త ద్వారాలు తెరవబడినందుకు. సంజిత్ హన్స్‌డా మరియు మతి మరాండి చాలా అనారోగ్యానికి గురైన పరిస్థితిలో వలస వెళ్ళిన ప్రదేశం నుండి ఇంటికి తిరిగి తీసుకువెళ్లవలసి వచ్చిన సందర్భంలో విశ్వాసులు వారి గురించి ప్రార్థన చేసినప్పుడు వారు స్వస్థత పొందారు.

సల్ఫోనా, మానిక్‌పూర్ గ్రామాల్లో చర్చిలు నిర్మించేందుకు భూములు సేకరించాలి. రాత్రి సమావేశాలు జరుగుతున్న సిల్దాని, ఉలత్తూరు గ్రామాల్లో తాత్కాలిక చర్చిలు నిర్మాణం కొరకు. సువార్త పట్ల ఆసక్తిని కనబరిచే మల్డోబారా, పాడువాడంగ, కప్రదగియాండ్ తాళికట్టు గ్రామాల్లో త్వరలో రాత్రి సమావేశాలు ప్రారంభం కానున్నాయి. సోయిలన్, సుజన్ కుటుంబాల మధ్య శత్రుత్వం సద్దుమణిగేందుకు. విశ్వాసులు మరియు యువత ఔట్రీచ్ పనిలో ఉత్సాహంగా పాల్గొనడానికి.

## రక్షించే దేవుడు!

పంజాబ్‌లోని మాన్సా ఫీల్డ్‌లోని దుయాట్ అనే గ్రామంలో పరిచర్య నుండి తిరిగి వస్తున్నప్పుడు, మా మిషనరీ కుటుంబాల్లో ఒకరిని దాదాపు పది మంది క్రైస్తవ వ్యతిరేకులు చుట్టుముట్టారు. మిషనరీలు ప్రజలను ఎందుకు మతం మారుస్తున్నారని ప్రశ్నించారు. ఆ రాత్రి సమయంలో మిషనరీలు భయంతో ప్రార్థించారు. అకస్మాత్తుగా అటుగా వెళ్తున్న ఓ కారు వారి దగ్గర ఆగింది. డ్రైవర్ మిషనరీలను కారులో ఎక్కించుకుని వారిని సురక్షితంగా ఇంటికి తీసుకువచ్చాడు. దేవునికే మహిమ కలుగును గాక!

నవంబర్ 18
సోమవారం

Happy Birthday

శ్రీమతి జాకులిన్ బెంజమిన్, త్సాంగ్సే సంగ్తం

## సంపి

### దీపరత్న & మిథిలేష్

సుమారు 1000 మంది వ్యక్తులు సువార్తను విన్నారు మరియు 3 గ్రామాలలో సువార్త ప్రకటనకు అనుకూలత ఉంది. శ్రోతలకు దాదాపు 700 సువార్త కరపత్రాలు పంపిణీ చేయబడ్డాయి. ప్రార్థనలకు ప్రతిస్పందనగా బార్కి మరాండి మరియు కిరియాల్ వారి అనారోగ్యం నుండి స్వస్థత పొందారు. లావాగ్రాం ప్రాంతంలో ఆరాధనకు హాజరు కావడానికి ప్రభువు 4 కొత్త కుటుంబాలను తీసుకువచ్చాడు. చాంద్‌పూర్, ధుకారియా, రోనా, బురుల్ మరియు జితాల్‌పూర్ గ్రామాలలో వ్యక్తిగత సువార్త మరియు ఇంటి సందర్శనల ద్వారా సువార్త ఎటువంటి ఆటంకం లేకుండా పంచుకోబడింది. జితాల్‌పూర్ గ్రామానికి చెందిన సిబ్ నారాయణ్ కుమార్తె స్థానిక భూతవైద్యులను సందర్శించి విఫలమైన తర్వాత ఆదివారం ప్రార్థన కోసం వచ్చినప్పుడు సాతాను బానిసత్వం నుండి విముక్తి పొందింది.

ఆరాధన కలిగి ఉన్న తాత్కాలిక కచా చర్చి భారీ వర్షాలకు కూలిపోయినందున వార్లీలో కొత్త చర్చి నిర్మించబడాలని. బిసాన్‌పూర్ మరియు కుస్డంగి లోని రెండు కుటుంబాలు యేసుక్రీస్తు ప్రభువును విశ్వసించునట్లు. గ్రామ పెద్ద నుండి బెదిరింపు కారణంగా తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోలేకపోతున్నారు. బక్డి మరాండీ మరియు బబ్లూ హెంబ్రోన్ కుటుంబం తప్పుడు బోధల కారణంగా తమ విశ్వాసం నుండి వెనుకకు వెళ్లినందున వారిలో మార్పు కొరకు. కుటుంబంలోని వ్యతిరేకత కారణంగా క్రీస్తు కోసం నిలబడలేకపోయిన బుర్కు మరాండి, లఖిరామ్ కిస్కు, బాదల్ బాస్కే మరియు రూబీ హన్స్డా కుటుంబాల కోసం. పరిచర్య పట్ల ప్రబలంగా ఉన్న వ్యతిరేకత కారణంగా మన సువార్తికుల కుటుంబాలు నిరుత్సాహపడకుండునట్లు. జితాల్‌పూర్, బజిత్‌పూర్, లాభగ్రామ్, చాంద్‌పూర్ గ్రామాల్లో తాత్కాలిక చర్చిలు నిర్మించునట్లు.

## శారీరక మరియు ఆధ్యాత్మిక స్వస్థత!

మహారాష్ట్రలోని పింపాల్నేర్ ఫీల్డ్‌లోని రోహద్ గ్రామానికి చెందిన 40 ఏళ్ల వినోద్ గత ఆరు నెలలుగా మెడలో పెద్ద కణితితో బాధపడుతున్నాడు. అతను వైద్యులను మరియు మంత్రగత్తెలను సంప్రదించాడు, కానీ ఉపశమనం దొరకలేదు. సాధారణ సమావేశాలు జరిగే కచ్చా చర్చి ఉన్న ప్రాంతంలో పాత ఎఫ్ఎంపిబి వారి సంఘం ఉంది. వినోద్‌కు దాని గురించి తెలిసినప్పటికీ, విశ్వాసుల ప్రార్థనల ద్వారా ప్రభువు సహాయం కోరడంలో అతను ఆసక్తి చూపలేదు. ఒకరోజు హఠాత్తుగా కణితి పగిలింది. అతన్ని ఆసుపత్రికి తరలించారు, కానీ గాయం చాలా లోతుగా ఉంది, వైద్యులు అతనికి చికిత్స చేయడానికి నిరాకరించారు. క్రమంగా గాయం నుండి దుర్వాసన రావడం ప్రారంభించింది. ఈ బాధాకరమైన అనుభవం తర్వాత మరియు వేరే అవకాశాలు లేక వినోద్ చివరకు ప్రార్థనల కోసం వచ్చాడు. మా విశ్వాసులు మరియు మిషనరీలు అతని ఇంటికి వెళ్లి ప్రార్థించారు. ప్రభువు వినోద్‌ను తాకి పూర్తిగా స్వస్థపరిచాడు. అతను తన గాయం నుండి శారీరకంగా స్వస్థత పొందడమే కాకుండా, ఆత్మీయంగా రక్షణను అనుభవించాడు. అతను మరియు అతని కుటుంబం మొత్తం ప్రభువైన యేసును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. ఆగష్టు 13, 2024న మా జాతీయ ఉపవాస ప్రార్థన సమయంలో, కుటుంబం మొత్తం బాప్తిస్మం పొంది ఇప్పుడు ప్రభువులో స్థిరంగా కొనసాగుతున్నారు. హల్లెలూయా!




Happy Birthday

శ్రీమతి ఎలిజబెత్ సోర్న దుర్రైరాజ్,

శ్రీమతి బసంతి బసుదేవ్ మాల్టో

## తపన్

### హరమోహన్ ప్రభుదాస్ నాయక్ & కుమారి సుసమా పానీ

4 సామూహిక కార్యక్రమాల ద్వారా సుమారు 800 మందికి సువార్త బోధించబడింది. డెబోసి సోరెన్ అనే 18 ఏళ్ల అమ్మాయి అకస్మాత్తుగా పడిపోవడంతో విశ్వాసులు తీవ్రంగా ప్రార్థించిన తర్వాత ఆమె తిరిగి కోలుకుంది. బగన్‌బడి, పురోబ్ బగాన్, దోహెూపాడ, రామ్‌దేవ్‌పూర్, హెకొండోర్, అమ్డాపూర్, పంచత్ మరియు హాన్‌నగర్ గ్రామాల్లో నిర్వహించిన సువార్త పరిచర్యలో మంచి స్పందన వచ్చింది. తౌసీ గ్రామానికి చెందిన రాజేన్ హన్డా, బబ్లూ సోరెన్, గదానా సోరెన్ కుటుంబాలు, రాబిన్ సోరెన్, అంటోల్ గ్రామానికి చెందిన గోపేష్ కిస్కు, బోనహర్ విలేజ్‌కు చెందిన సురేష్ బాస్కే అడ్డంకులను అధిగమించడానికి తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధమవుతున్నారు.

మా స్థానిక యువజన శిబిరంలో పాల్గొన్న వారు క్రీస్తు కోసం తీసుకున్న వారి నిర్ణయాలలో దృఢంగా ఉండేందుకు. సోనటి టుడు కాలేయ వ్యాధి నుండి, రేణుక టుడు గర్భాశయ వ్యాధి నుండి మరియు సాబిత్రి ఛాతీలో కణితి నుండి స్వస్థత కొరకు. పంచట, పుఖురిఘాటు, భోరోల్, హాన్సగర్, భిభిరి, భండితోల, అక్కా, మట్టోల, కలితోల, మొలని, అనంతపూర్ మరియు ముహిపూర్ గ్రామాలలో నివసించే ప్రజల రక్షణ కోసం. చర్చిల నిర్మాణానికి అనువైన భూమిని కనుగొనడం కోసం.

## రాణిగంజ్

### ధృబరాజ్ బేబర్త & పుష్పాంజలి

25 గ్రామాలు సువార్త పరిచర్య 2 గ్రామాలలో ఫిల్మ్ పరిచర్య ద్వారా 1150 మందికి ఎటువంటి వ్యతిరేకత లేకుండా సువార్త ప్రకటించబడింది. 6 గురు వ్యక్తులు యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. ములికా మరాండిని దుష్టశక్తి నుండి విడిపించబడింది. జోతిన్ భార్యకు సురక్షితమైన ప్రసవం జరిగినందుకు. రోల్‌ఘుటు, మొలానిపూర్, కండోర్, చొండోండిఘి, మొరపరా మరియు దధియాల్‌లలో విశ్వాసుల కోసం ప్రత్యేక సమావేశాలు నిర్వహించగలిగాము.

సువార్తికుల కుటుంబాలకు మంచి ఆరోగం కొరకు. మన విశ్వాసులు వ్యక్తిగత సువార్తీన చేయాలి. దేవుడు బుజుబుతా ప్రాంతంలో సువార్త కోసం తలుపులు తెరుచునట్లు. అన్వేషకులందరూ యేసుక్రీస్తును అంగీకరించాలని మరియు తమ విశ్వాసాన్ని ధైర్యంగా ఒప్పుకోవాలని. చర్చి పెద్దలు మరియు విశ్వాసులు వారి జీవితంలో మరియు పరిచర్యలో సాధన చేసేందుకు శిక్షణా కార్యక్రమానికి హాజరై మేలు పొందునట్లు.

నవంబర్ 20

ఉపవాస ప్రార్థన దినం

బుధవారం

# అస్సాం

## గోహ్పూర్

### నాథన్ కుమార్ బెబర్తా & నిరుపోమ

6 మంది తమ పాపపు జీవితాన్ని విడిచిపెట్టి క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. కుంజో పట్టారికి చెందిన ఆవు తప్పిపోయిన ఆవు గురించి గ్రామస్థులు వెక్కిరించారు, అతను ప్రార్థన చేయడంతో ఆవు స్వయంగా ఇంటికి తిరిగి వచ్చింది. విశ్వాసుల శిబిరం సూకడ మరియు అరిమోర గ్రామాలలో జరిగింది. జీసస్ ఫిల్మ్ 5 వేర్వేరు ప్రదేశాలలో ప్రదర్శించబడింది.

టోక్ సపారి, పిలోసా, సిరాగువ, పోర్బ్యాడి, కాసికెమడ గ్రామాలలో సువార్తను వ్యాప్తి చేసే మొదటి ప్రయత్నాన్ని దేవుడు ఆశీర్వదించబడునట్లు. పోపన్ పట్టారి, ఆకాష్ పట్టారి, కులాప్ పట్టారి, ల ంముక్ పట్టారి, జీబతార్, కితేశ్వర్ సువార్త పట్ల ఆసక్తిని కనబరుస్తున్నందుకు ప్రభువు వారి హృదయాలలో కార్యం జరిగించునట్లు.

# ఛత్తీస్ఘడ్

## బలోడా బజార్

### రామేశ్వర్ దయాళ్ & నిర్మల్ మధుకళ

చంద్గోరపాద మరియు ధరాశివ్ గ్రామాలలో సువార్త బోధించబడింది. జీసస్ ఫిల్మ్ను 3 గ్రామాల్లో ప్రదర్శించారు. లక్ష్మన్విహార్లో స్థానిక సువార్తికులకు సోల్ విన్నర్స్ శిక్షణ ఇవ్వబడింది. పత్రాస్ మాసి మరియు లత స్థానిక మిషనరీల ుగా చేరారు.

సువార్తను వ్యతిరేకించే సంహర్తి గ్రామానికి చెందిన సోహాతా మారుమనస్సు కొరకు. రామేశ్వర్ సాహుకు మంచి ఉద్యోగం రావాలి. కమ్మారియా గ్రామంలో చర్చి నిర్మించేందుకు భూమిని సేకరించాలి. వలస వెళ్ళిన విశ్వాసులు ప్రభువు సాక్షులుగా ఉండాలి.

## పతల్గావ్

### పృథ్వీ సోమాలియ మన్నుభాయ్ & మహాలా శిలా బెన్ పహుజ్యాభాయ్

సల్నిదేరా కాంగ్రిగేషన్లో చర్చి ఎల్డర్స్ ట్రైనింగ్ విజయవంతంగా పూర్తయినందుకు మరియు ఆమాపల్లి మరియు మద్వతల్ సమ్మేళనాలలో విశ్వాసుల ఆత్మీయ సమావేశం జరిగింది. గత నెలలో 10 మంది వ్యక్తులు క్రీస్తు యేసుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. ఈ ఫీల్డ్లోని మూడు చర్చి నిర్మాణ ప్రదేశాలలో కొనసాగుతున్న ప్లాస్టరింగ్ పని పూర్తి చేయబడాలి.

జరగబోయే బాప్తిస్మ కార్యక్రమం, యువత మరి యు మహిళల శిబిరం, ఔట్రీచ్ మినిస్ట్రీ మరియు చర్చి ప్రతిష్ట మంచిగా జరుగునట్లు. సత్రం చోహాన్ మరియు కుమార్ కువార్ మద్య వ్యసనం నుండి మరియు మహాచో మరియు ప్రబుదాస్ ధూమపాన వ్యసనం నుండి విముక్తి పొందడం కోసం. సకల సాయికి పక్షవాతం నుండి స్వస్థత కొరకు. యువజన శిబిరంలో పాల్గొనే వారు తమ జీవితాల ను క్రీస్తుకు అప్పగించి సాక్షులుగా జీవించాలని. చర్చి పెద్దలు మరియు స్థానిక సువార్తికులు తమ బాధ్యతలు మరియు పిలుపులో విశ్వాసపాత్రంగా మరియు శ్రద్ధగా ఉండాలి.

## నవంబర్ 21
గురువారం

### Happy Birthday
శ్రీమతి జెహలిన్ జెమి జయశేఖర్,
శ్రీమతి మన్‌ప్రీత్ కౌర్ అయ్యనార్

## భయ్యాతాన్

### థాంగ్ చిన్ లియన్ & వంగ్ థియాన్ చింగ్

మన విశ్వాసుల పిల్లల ఆధ్యాత్మిక ఎదుగుదల కోసం. పిల్లలు చదువులో బాగా మెరుగుపడుతున్నారు. క్యాంపస్‌లో దాదాపు 80% చర్చి పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయి. విశాఖపట్నం సమీపంలో నిర్వహించిన జోనల్ స్థాయి ఆధ్యాత్మిక జీవన సదస్సును విజయవంతం చేసినందుకు.

కాలానుగుణ ఫ్లూతో బాధపడుతున్న మా పిల్లలలో కొంతమంది స్వస్థత కోసం. చదువులో బలహీనంగా ఉండి, కష్టాలను ఎదుర్కొనే పిల్లలకు జ్ఞానం ఎదుగుటకు ప్రభువు సహాయం కొరకు. చర్చి పునరుద్ధరణ పనిని విజయవంతంగా పూర్తి చేయడం కోసం. టిల్డెగ్గాలో జరిగే యువత సమావేశానికి హాజరైన పిల్లల ఆత్మీయ ఎదుగుదల కొరకు.

## ఒడిశా

## జగన్నాథ్‌పూర్

### బాసుడియో మాల్టో & బసంతి మాల్టో

14 కొత్త గ్రామాలలో సువార్త బోధించబడింది. 5190 కరపత్రాలను పంపిణీ చేశారు. 36 మంది వ్యక్తులు యేసు ప్రభువును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. యూత్ లీడర్‌షిప్ శిక్షణ, సోల్ విజేతల శిక్షణ మరియు చర్చి పెద్దల కుటుంబాల సమావేశాలు ఆశీర్వాదకరంగా జరిగాయి. బరంజామడలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నాయకత్వ శిక్షణ జరిగింది.

దొండో, పురుషాయి మరియు మహాదేశాయి చర్చిల ద్వారా దేవుని వాక్యాన్ని విన్న వారి కోసం. దేవుడు సుక్లాల్ లాహెూరీని మూర్ఛ వ్యాధి నుండి స్వస్థపరచునట్లు. భార్యను కోల్పోయిన మా హాస్టల్ ఉద్యోగి బగధుర్ ముండా ఆదరణ కొరు. సువార్త ప్రకటన మరియు అనేకులు మారుమనస్సు పొందునట్లు.

## గుజరాత్

### యువనేష్ టి & ఝూన్సీ రాణి

67 మందికి వ్యక్తిగతంగా సువార్త ప్రకటించగా అందులో 8 మంది బైబిల్‌ను వారితో తీసుకెళ్లారు మరియు 5 గురు కొత్త నిబంధనను తీసుకున్నారు. ఈ వర్షాకాలంలో దేవుడు మంచి వర్షం కురిపించాడు. పిల్లల బైబిల్ తరగతుల ద్వారా చాలా మంది పిల్లలు దేవుని గురించి తెలసుకున్నారు.

నవంబరు నుంచి ఘనంగా నిర్వహించనున్న వసావ మేళా కోసం. సభకు వేలాది మంది విశ్వాసులు హాజరు కావడానికి మరియు నవంబర్‌లో నిర్వహించే వసావ యువజన మేళాకు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఆశీర్వదించబడాలని. సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్న మన విశ్వాసులకు స్వస్థత కొరకు

NOVEMBER 22
శుక్రవారం

## బోబోలి

### యేసు బాబు & ఉషా

కుందన్‌పూర్‌లో నిర్వహించిన ఉపవాస ప్రార్థనకు అనేకుల హాజరై ప్రార్థించారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా బైబిల్ అధ్యయనం జరుగుతోంది మరియు యువత మంచిగా పాల్గొంటున్నారు. 175 మందికి కరపత్రాలు పంపిణీ చేశారు.

గోబల్‌పూర్‌కు చెందిన రవీనా తన దీర్ఘకాల అనారోగ్యం నుండి వైద్యం పొందేందుకు. క్రైస్తవ కార్యక్రమాలను వ్యతిరేకిస్తున్న కర్నెట్ గ్రామ పెద్దలలో మార్పు కొరకు. మిస్లీ రొమ్ము క్యాన్సర్ నుండి వైద్యం పొందడం కోసం. రాత్రి వేళల్లో జరుగుతున్న దొంగతనాలు తగ్గుముఖం పట్టేందుకు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా విశ్వాసుల సభ జరగాలని.

## కావంత్

### అఖిలేష్ కుమార్ & కిరణ్ దేవి

58 మంది ప్రజలు తమ పాత జీవితాన్ని విడిచిపెట్టి, క్రీస్తులో కొత్త జీవితాన్ని పొందారు. ప్రమాదం కారణంగా గాయపడిన కొత్త విశ్వాసి ప్రవీణ్ భాయ్‌ను దేవుడు స్వస్థపరిచాడు. ధర్సవ గ్రామంలో నూతన ఆరాధన బృందం ప్రారంభమైంది.

చాలా కాలంగా ఉబ్బసంతో పోరాడుతున్న కలీబెన్ కోసం. నంజీభాయ్ కడుపులోని తిత్తి నుండి స్వస్థత కొరకు. తాన్యబడి గ్రామంలో వ్యతిరేకత కారణంగా ఆగిపోయిన ఆరాధన పునఃప్రారంభమవ్వాలి. మా డే కేర్ పిల్లలు చదువుకుంటున్న మత్వాడ ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు పాఠశాలకు సక్రమంగా వచ్చేలా మరియు వారి బోధనలో చిత్తశుద్ధితో ఉండునట్లు.

## జలోద్

### కుమార్ పాల్ & అమృత కుమార్

ప్రభువుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్న 45 మంది. వకేలా గ్రామానికి చెందిన విపుల్ భాయ్ తన హృదయపూర్వక ప్రార్థనతో రవాణా శాఖలో ఉద్యోగం సంపాదించాడు. కుంభీ గ్రామానికి చెందిన కానూ భాయ్ దెయ్యాల బారిన పడి విముక్తి పొందాడు. నిరంతర ప్రార్థన ద్వారా రాజుభాయ్ కుమార్తె క్రైస్తవ జీవిత భాగస్వామిని పొందింది మరియు వివాహం ఆశీర్వాదంగా జరిగింది.

ఒకాలా చర్చ్‌కు చెందిన వాక్జీభాయ్ అనే విశ్వాసి తన పాత జీవితపు అలవాట్లను వదులుకోలేకపోతున్నాడు. తన విశ్వాసంలో అస్థిరంగా ఉన్న డుంగర్ గ్రామానికి చెందిన సురేంద్ర భాయ్ కోసం, ఇతర విశ్వాసులను పాపపు మార్గాల్లోకి ఆకర్షించకుండునట్లు. దుంగర్ గ్రామానికి చెందిన నవజీ మరియు పూజ పక్షవాతం నుండి స్వస్థత కొరకు. కొత్త విశ్వాసులు సింగ్ మరియు అతని భార్య చాలా తరచుగా అనారోగ్యానికి గురవుతున్నందున స్వస్థత కొరకు. సరళ, మార్త మరియు పాయల్ పిల్లలతో ఆశీర్వదించబడునట్లు.




Happy Birthday

కె.ఎస్. జాషువా, జె. జాన్ పాల్ హారిస్

## ఫోక్రీ

### రూబెన్ రవి & విజయరన్

నత్పుడా రీజియన్ కోసం నిర్వహించిన ఉపవాసం మరియు ప్రణాళిక సమావేశంలో మిషనరీలందరూ పాల్గొన్నారు. హగ్లె ప్రారం భించిన జాతీయ నాయకత్వ కార్యక్రమంలో 26 మంది మిషనరీలు పాల్గొని ఆశీర్వదించబడ్డారు. సహ్యాద్రి ప్రాంతంలోని 52 మంది సువార్తికులు వారి సువార్త పరిచర్యలో ప్రభావవంతంగా ఉండేందుకు ఇచ్చిన హెూమిలెటిక్స్ శిక్షణను బట్టి. మిథేష్ నిర్వహించిన పాత నిబంధన సర్వే మరి యు స్టోరీ టెల్లింగ్ మెథడ్ సెషన్‌లలో 50 మంది మిషనరీలు పాల్గొని ప్రయోజనం పొందారు.

ప్రార్థనా మందిరం నాయకులు తంజోర్ మరి యు మెట్టుపాళయం నుండి మా ఫీల్డ్‌ను సంద ర్శించనుండగా, ఇది మా స్థానిక విశ్వాసులు మరియు సందర్శించే నాయకుల విశ్వాసాన్ని పెంచునట్లు. కప్రదా మిషన్ ఫీల్డ్ సువార్తికుల కోసం నిర్వహించే శిక్షణా కార్యక్రమం వారి పరిచర్యలో వారికి ప్రయోజనకరంగా ఉండునట్లు. మా భవనం మరమ్మత్తు మరియు నిర్వహణ పని విజయవంతంగా పూర్తి చేయడానికి. వివిధ స్థాయిల శిక్షణలో శిక్షణ పొందిన సువార్తికులందరి కీ వారి వ్యక్తిగత, కుటుంబ మరియు పరిచర్య జీవితాలలో ప్రభువు మహిమార్థం జీవించునట్లు.

## గోదావరి ప్రాంతం

### బసవరాజా. కె & సన్మత ఎం థానే

62 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. 13 మంది వ్యక్తులు సెన్సలీ మరియు ఓసర్వీరా గ్రామాలలో ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. 192 మంది ప్రభువుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఉతావ, ఓసర్వీరా, రాయ్‌పూర్, శాలీ, ఉప్లాత్ గ్రామాల్లో మహిళా శిక్షణలు నిర్వహించారు. పాము కాటు నుంచి వైశాలి బెన్ ప్రాణం కాపాడబడింది. కిష్టా బాయి ప్రార్థన ద్వారా దురాత్మబారి నుండి విడిపించబడింది.

తలసరి ఫీల్డ్‌లో ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాలని తలపెట్టిన విజన్ మీటింగ్ కొరకు. వైశాలి ప్రకాష్‌ను దురాత్మబారి నుండి విడిపించబడాలి. విజు మద్యపానం నుండి విముక్తి పొంది ప్రభువును అంగీకరించాలి. సైవన్ గ్రామంలో చర్చి నిర్మించడానికి ఉన్న అడ్డంకులు తొలగిపోవాలి. వెనుకకు వచ్చిన విశ్వాసులందరూ తిరిగి విశ్వాసంలోకి తిరిగి రావడానికి. పక్షవాతం నుండి రాము భాయ్‌ను దేవుడు బాగుచేయాలి. చర్చి పెద్దలు మరియు స్వచ్ఛంద సేవకులు చర్చిని అభివృద్ధి పథంలో నడిపించునట్లు.




## Happy Birthday

శ్రీమతి బ్యూలా సెల్వి హెన్రీ, శ్రీమతి కిరణ్ భెంగ్రా లౌలిన్

# దాద్రా నగర్ హవేలీ

## సిల్వస్సా

### డేవిడ్‌సన్ రాజాసింగ్ & కన్మణి పరిమళం

నాలుగు వేర్వేరు ప్రదేశాలలో జరిగిన సువార్త సమావేశంలో 117 మంది తమ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించారు. చర్చి పెద్దల శిక్షణ శిబిరంలో 158 మంది పాల్గొన్నారు. నాలుగు చోట్ల సోల్ విన్నర్స్ కాంప్ నిర్వహించారు. వాసోనా చర్చి యొక్క విశ్వాసులు ఒక మిషనరీకి మద్దతు ఇవ్వడానికి సహకరించడం ప్రారంభించారు. కంటిచూపు సమస్య ఉన్న వరాలి గ్రామానికి చెందిన అంజుపేణి ప్రార్థన అనంతరం కోలుకుంది.

భారంగా ప్రార్థిస్తున్న సంజు - చంద్రిక, అశోక్ - జాక్సి, విజయ్ - జోష్న, సురేష్ - రేణుక దంపతులకు ప్రభువు బిడ్డలను అనుగ్రహించునట్లు. కిట్లీ గ్రామానికి చెందిన అబాబాయి బ్రెయిన్ ట్యూమర్ నుండి స్వస్థత కొరకు. రాబోయే నెలలో, సువార్త సమావేశం విజయవంతం కావాలి. విబిఎస్ ఉపాధ్యాయ శిక్షణా శిబిరం సజావుగా సాగేందుకు మరియు చాలా మంది శిబిరానికి హాజరయ్యేందుకు ప్రణాళిక రూపొందించునట్లు.

## రాంధా హోం

### మార్కస్ మాల్టో & సారా మాల్టో, చంద్రికా బెన్ చగన్ భాయ్ కొక్నీ, మనీషా లక్రా

పిల్లలందరికి మంచి ఆరోగ్యాన్ని బట్టి. పాఠశాలకు హాజరయ్యేందుకు గాలోండా మరియు సిల్వాస్సాకు వెళ్లే 11 వ తరగతి విద్యార్థులకు ప్రయాణాలలో భద్రత కొరకు. పిల్లలు ఆసక్తితో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటూ, మన ప్రభువైన యేసును గూర్చిన జ్ఞానంలో వృద్ధి చెందడానికి. మోటపొండ ఫీల్డ్‌లోని గ్రామాల్లో పరిచర్యకు ఉన్న అవకాశలను బట్టి.

అనారోగ్యంతో ఉన్న పిల్లలు త్వరగా కోలుకునేటట్లు. 9 వ తరగతికి చెందిన బాదల్ తరచుగా అనారోగ్యంతో బాధపడుతూ, వైద్యం కోసం తన తరగతులకు దూరమవుతున్నారు, ప్రభువు అతనిని సంపూర్ణంగా స్వస్థపరచునట్లు. 10వ తరగతి విద్యార్థులు సైన్స్, మ్యాథ్స్, ఇంగ్లీషులో బలహీనంగా ఉన్న యువరాజ్ భాయ్, డేనియల్ భాయ్, కరుణా బెన్, ప్రమీలా బెన్‌లు మరింత కష్టపడి చదువులో రాణించాలి. కొత్త భవన నిర్మాణాన్ని ప్రారంభించేందుకు అవసరమైన ప్రభుత్వ అనుమతులు త్వరగా వచ్చునట్లు.




Happy Birthday

శ్రీమతి మిరిల సోంప్రమరి, దెబ్రతో బిశ్వాస్,

వసావ అరుణాబెన్ దమనియాభాయ్

# మహారాష్ట్ర

## చాలిస్‌గావ్

### యేసు ప్రకాష్ & సునంద బెల్లి

3 కొత్త గ్రామాలలో 150 మంది కొత్త వ్యక్తులు సువార్త విన్నారు. చాలిస్‌గోన్ గ్రామానికి చెందిన ధియా ధాయంధాయ్ గత 6 సంవత్సరాలంగా శరీరంలో వాపుతో బాధపడుతోంది. విశ్వాసులు ఆమె ఇంటికి వెళ్లి ప్రార్థన చేసినప్పుడు ప్రభువు ఆమెను స్వస్థపరిచాడు. నీట్ పరీక్షలు విజయవంతంగా రాసిన నూరుకేష్.

చాలిస్‌గావ్ ప్రజల కోసం, స్వస్థతను అనుభవించడానికి ఆసక్తిగా వస్తున్నారు, కానీ యేసుక్రీస్తును తమ ప్రభువుగా మరియు రక్షకుడిగా అంగీకరించడానికి ఇష్టపడరు. మాంగ్, చమర్ మరియు జైబంగ్ ప్రజా సమూహాలకు మేము పరిచర్య చేస్తున్నప్పుడు ప్రభువు మరింత అవకాశాలను ఇచ్చునట్లు. ఈ మిషన్ ఫీల్డ్‌లో చర్చిని నిర్మించడానికి వనరుల కొరకు. చెవుల్లో రక్తం కారుతున్న నాయరా, రోహిణిల వైద్యం కోసం. అంజనా మరియు ఆశా దురాత్మ నుండి విముక్తి పొందేందుకు.

## సుర్గాణ

### టి. మయిలుసామి & యేసుమణి టి

49 మంది క్రీస్తును అంగీకరించారు మరియు క్రీస్తు శిష్యులు అయ్యారు. అంబట్, కంగపూర్ గ్రామస్థుల మధ్య కొత్త ఆరాధన బృందాలు ప్రారంభమయ్యాయి. 21 చోట్ల విశ్వాసులకు కుటుంబ సమేతంగా కూడికలు నిర్వహించారు. దేవుని రేకట్‌పడా చర్చిలో ఒకరు పక్షవాతం నుండి స్వస్థత పొంది చర్చికి వెళ్లడం ప్రారంభించాడు.

సంతానం లేని మందబాయి చర్చికి రావడం ప్రారంభించింది. ప్రభువు వారికి పిల్లలను అనుగ్రహించాలని. ప్రార్థన కోసం వచ్చే ప్రజలపై తీవ్ర వ్యతిరేకత ఉన్నందున హత్కట్ గ్రామలో పరిస్థితులు మారునట్లు. సూర్యహట్ గ్రామంలో రాత్రి సమయంలో జరుగుతున్న ప్రార్థన కూడికతో పాటు ఆదివారం ఆరాధన కూడికను ప్రారంభించునట్లు. విశ్వాసుల మధ్య వ్యసనాన్ని విడిచిపెట్టునట్లు.

## స్వస్థపరిచే దేవుడు!

జార్ఖండ్‌లోని పఖుత్ ఫీల్డ్‌లోని నీమ్‌దుంగా గ్రామానికి చెందిన మధి మరాండి పని కోసం వలస వెళ్లి అనారోగ్యంతో మంచాన పడ్డాడు. ప్రాణభయంతో కుటుంబసభ్యులు అతడిని స్వగ్రామానికి తీసుకొచ్చారు. నీమ్‌దుంగా చర్చి నుండి వచ్చిన విశ్వాసులు అతనిని సందర్శించి, అతని కోసం హృదయపూర్వకంగా ప్రార్థించారు. మూడు రోజుల తర్వాత, మది మరాండి పూర్తిగా కోలుకున్నాడు. ఇప్పుడు అందరిలాగే పనిచేస్తూ తన గ్రామంలో ప్రభువును నామాన్ని ఘనపరుస్తున్నాడు.

**NOVEMBER**

**26**

మంగళవారం

Happy Birthday

మనీష్ డానియేల్

## తలసరి

### గెడ్డం శ్రీనివాసరావు & రాజ్యలక్ష్మి

32 మంది తమ వ్యక్తులు తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నారు. సోనాలికి గత 7 సంవత్సరాలుగా గర్భస్రావాలు జరిగాయి, కానీ ప్రభువు కృపతో ప్రార్థనల ద్వారా ఇప్పుడు ఒక బిడ్డతో ఆశీర్వదించబడ్డారు. కంజాట్ గ్రామంలో జరిగిన మహిళల సభలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఉత్వ, రాయ్‌పూర్, ఉప్లాత్ గ్రామాల్లో మహిళలకు ఉజ్జీవ సభలు విజయవంతంగా జరిగాయి. మా మిషనరీ కూతురికి వెల్లూరు మెడికల్ కాలేజీలో నర్సింగ్ సీటు వచ్చింది.

సైవన్ గ్రామానికి చెందిన వైశాలి దురాత్మత నుడి విడుదల కొరకు. సైవన్ గ్రామంలో చర్చి నిర్మించడానికి స్థలం కోసం. స్త్రీలలో చిన్న ప్రార్థన సమూహాలను ప్రారంభించడం మరియు దానిని క్రమం తప్పకుండా కొనసాగించునట్లు. చర్చిలోని నాయకులు బాధ్యతలను స్వీకరించడానికి మరియు ఆధ్యాత్మికంగా నడిపించబడడానికి. బైబిలు అధ్యయన సెషన్‌లలో సంఘం ఆసక్తిగా పాల్గొనేందుకు. యువత మాదకద్రవ్యాల నుండి విముక్తి పొందాలని.

## చోప్డా సాంగ్వి హోం

### వాసవ భంగ్‌సింగ్ & మహాలే యెమన్‌బెన్

ఇద్దరు వ్యక్తులు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. నిరంతర ప్రార్థనల తర్వాత, 3 సంవత్సరాలు నోటి క్యాన్సర్‌తో బాధపడుతున్న బాయి దాస్ ఇప్పుడు క్రమంగా కోలుకుంటున్నారు. ఉపవాసం మరియు ప్రార్థనల తర్వాత రాందాస్ ఇప్పుడు టిబి నుండి కోలుకుంటున్నారు. సునీత తన భర్త అనారోగ్యం కారణంగా గత 4 సంవత్సరాల ంగా తన తల్లిదండ్రులతో నివసించింది, కానీ చర్చికి వచ్చి అతని కోసం ప్రార్థన చేసిన తరువాత, అతను కోలుకున్నాడు మరియు ఇప్పుడు వారు కలిసి జీవిస్తున్నారు.

నిత్యం దుష్టశక్తుల వల్ల ఇబ్బంది పడుతున్న మా హాస్టల్ కుక్ భార్య విడుదల కొరకు. యువజన శిబిరాలు 11-14 వ తేదీ వరకు ప్రణాళికాబద్ధంగా జరగాలి. చోప్డా గ్రామ ప్రజలు తమ విశ్వాసాన్ని ధృవీకరించడానికి మరియు తమ రక్షణను బలపరచుకోవడానికి సువార్త సమావేశాలకు హాజరగునట్లు. ప్రభువు మా హాస్టల్ విద్యార్థులకు మంచి జ్ఞానాన్ని ప్రసాదించాలని.

## జీవితాన్ని మార్చే క్రీస్తు ప్రేమ!

ఉత్తరాఖండ్‌లోని బాజ్‌పూర్ జిల్లాకు చెందిన సిస్టర్ నితిష్ అనే అవిశ్వాసి, విశ్వాసియైన వ్యక్తిని వివాహం చేసుకుని పంఖెడా గ్రామంలో నివసిస్తున్నారు. అత్తమామలు యేసుక్రీస్తును ఆరాధించడం, ప్రార్థనలు చేయడం మరియు చర్చికి వెళ్లడం చూసి షాకైన నితిష్, ఆమె తల్లిదండ్రుల సలహాను అనుసరించి ప్రత్యేక గదిలో పూజలు నిర్వహిస్తూ ఆమె భర్త ప్రార్థన చేస్తున్నప్పుడు బిగ్గరగా పాటలు పాడేది. అయితే, కాలక్రమంలో తన భర్త కుటుంబం చూపిన క్రీస్తు ప్రేమ ఆమె హృదయాన్ని తాకింది, మరియు ఒక సంవత్సరంలోనే ఆమె యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించింది. ఆమె తన పాత పద్ధతుల ను విడిచిపెట్టి, యేసును ఆరాధించడం ప్రారంభించింది. ఇప్పుడు, ఆమె తన తల్లిదండ్రులు మరియు బంధువులతో క్రీస్తు ప్రేమను పంచుకుంటుంది!




## Happy Birthday

శ్రీమతి లింగ్‌టిన్‌కిం హోయ్‌కిప్ లున్‌కిం

## బోరాడి

### ఓంప్రకాష్ & సప్న

ఫాలోఅప్ పరిచర్య ద్వారా 364 మంది వ్యక్తులను సువార్తతో చేరారు. వారిలో ముగ్గురు విశ్వాసుల ుగా మారారు మరియు సంఘంలో చేర్చబడ్డారు. కోడిడ, వాడి, రాణిజీర్, కొత్త బోరాడి మరియు బుడకి విహిర్ గ్రామాలలో నిర్వహించిన భజన సమావేశాల ద్వారా దాదాపు 600 మంది ప్రజలు సువార్త విన్నారు. ఉమర్దా గ్రామంలో జరిగిన పిల్లల శిబిరంలో 22 మంది చిన్నారులు పాల్గొన్నారు. చొండి, లాల్‌సింగ్‌పాడు మరియు కొత్త బోరాడి గ్రామాలలో కొనసాగుతున్న బైబిల్ అధ్యయన కూడికలు విశ్వాసులు దేవుని వాక్యంలో ఎదగడానికి సహాయపడుతున్నాయి.

సమరియా, ఉమర్దా, అంబాదుక్ మరియు దపాసియా గ్రామాలలో సువార్తను ప్రకటించడానికి ద్వారాలు తెరవబడునట్లు. పరిచర్యలో సహాయం చేసే వాలంటీర్లు జేసింగ్, రైసింగ్, అంబరం, అనిల్, సంజయ్ మరియు కవా భాయ్ కోసం. క్యాన్సర్‌తో బాధపడుతున్న బడకి గ్రామానికి చెందిన 3 ఏళ్ల బాలుడు పియాన్స్ కోసం. స్వప్న మానసిక కుంగుబాటును విడుదల కొరకు. అనారోగ్యంతో ఉన్న అనేకమందికి వారు స్వస్థతను అనుభవించే ముందు మరియు తర్వాత యేసుపై విశ్వాసాన్ని పెంపొందించుకునేటట్లు.

## పెయింట్ హోస్టల్ సరస్మల్ హోస్టల్

### అలెక్స్ ప్రభు & ప్రియా హెత్జీ

ఫీల్డ్‌లో 6 మహిళా సభలు, 2 యువజన సభలు నిర్వహించారు. 18 మంది వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. పెయింట్ ఫీల్డ్‌లో ఆత్మల రక్షణకు రెండు రోజుల ఉపవాస ప్రార్థనను మిషనరీలు, స్థానిక సువార్తికులు మరి యు విశ్వాసులు కలిగియున్నారు. 26 మంది కొత్త వ్యక్తులు మా ప్రార్థన సెల్ గ్రూపుల్లో చేరారు. 15 రోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్న ప్రతీక ఉపవాస ప్రార్థనకు హాజరుకావడంతో స్వస్థత పొందుకుంది. మహిళా ఫెలోషిప్ మీట్‌లో 50 మంది మహిళలు పాల్గొన్నారు.

తప్పుడు బోధలను మరియు తప్పుడు మనుషులు విశ్వాసుల మధ్య కలహాలను సృష్టించకుండునట్లు. విశ్వాసులు తమ విశ్వాసంలో వెనుకకు జారకుండునట్లు. చికున్‌గున్యా నుంచి బోరపాడు గ్రామానికి చెందిన హీరామన్, కాశీనాథ్ కోల ుకునేటట్లు. పురుగుల కారణంగా పంటలకు ఇన్ఫెక్షన్ సోకడంతో పంట నష్టపోయిన విశ్వాసుల కొరకు. చాలా కాలంగా కడుపులో కణితితో బాధపడుతున్న కుసుమ్ స్వస్థత కొరకు.

నవంబర్
28
గురువారం

## అక్కల్కువ

**జగ్మోహన్ సింగ్ & స్వాతి శర్మ**

సువార్త 35 మందికి ప్రకటించబడింది. 4 చోట్ల ఆల్ నైట్ ప్రార్థనలు, 2 చోట్ల సీకర్స్ క్యాంపులు నిర్వహించారు. 4 గురు వ్యక్తులు యేసును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. ఆరాధనకు కొత్తగా ముగ్గురు హాజరవుతున్నారు. ప్రార్థన కారణంగా ధీరజ్ సురక్షితంగా ఇంటికి తిరిగి వచ్చాడు.

దంబ్రియాంబ గ్రామంలో త్వరలో నూతన ఆరాధన బృందం ప్రారంభం కొరకు. ప్రణాళికాబద్ధమైన కూడికలు ఎటువంటి ఆటంకాలు లేకుండా జరుగునట్లు. మా వాలంటీర్ ఉషా బెన్ నరాల సమస్య నుండి స్వస్థత కొరకు. రవితా బెన్ మరియు శంకర్ భార్య సాధారణ ప్రసవం కొరకు. ఈ ప్రాంతంలో సంచరించే సింహం నుండి మన మిషనరీలను, విశ్వాసులను మరియు గ్రామస్థులను దేవుడు రక్షించునట్లు.

## ఎట్టపల్లి

**అరవింద్ వసావే & ఎజు అరవింద్**

4 గురు వ్యక్తులు ప్రభువును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. 480 మొదటిసారి సువార్త విన్నారు. మార్గల్ చర్చి ప్రభువు మహిమార్థం ప్రతిష్ట జరిగింది. కట్ట, కొత్మి, జరెవాడ, దొడస, నారనూరు గ్రామాల్లో ఔట్‌రీచ్ పరిచర్య జరిగింది. సుక్లీభాయ్ ప్రార్థన ద్వారా బలహీనంగా మరియు అనారోగ్యంతో స్వస్థత పొంది చర్చికి రాగలిగింది. చర్చి మెయిన్ గేటు మరియు కాంపౌండ్ వాల్ పనులు విశ్వాసుల సహకారంతో పూర్తయ్యాయి.

సువార్త పట్ల ఆసక్తిని కనబరిచే సిరంగి మాతామి కుటుంబం యొక్క రక్షణ కొరకు. కడుపులోని తిత్తి నుండి అశ్విని ధుర్వా మరియు క్యాన్సర్ నుండి కార్తీక్ మండల్ మరియు టిబి నుండి సుక్లీ భాయ్‌ను దేవుడు స్వస్థపరచునట్లు. గ్రామస్తులు మద్యపానం మరియు పాన్ తినడం నుండి విముక్తి పొందాలి. విశ్వాసంలో వెనక్కి తగ్గినవారు తిరిగి వచ్చునట్లు.

# ఆంధ్రప్రదేశ్

## పలమనేరు

**పాల్ కుప్పుసామి & శైలా కె**

ఒకరు తన పాత జీవితాన్ని విడిచి యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. కొలమాసనపల్లి చర్చిలో 25 మంది చర్చి పెద్దలకు శిక్షణ జరిగింది. ఇంట్లోకి ప్రవేశించిన కొండచిలువ నుంచి యశోద ప్రాణం కాపాడబడింది. నీరులేని బావిలో పడినప్పటికీ హేమలత తండ్రి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.

సువార్త పట్ల ఆసక్తి చూపే బాలా, అనిత, కళావతి, రాజేంద్రన్, దేవి, మధిమిత మరియు అమ్ముల కొరకు. కంత్రియ గ్రామం ఆరాధన సేవను ప్రారంభించడానికి ఒక స్థలం కొరకు. మద్యపానం మరియు సోమరితనం ఉన్న భర్త కారణంగా తన పిల్లలతో పేదరికంలో జీవిస్తున్న విశ్వాసి సుబియా ప్రశాంతమైన జీవితాన్ని పొందడం కోసం. తల్లితండ్రులు విడిపోయి కష్టాలు పడుతున్న పిల్లల కోసం.

నవంబర్
29
శుక్రవారం

Happy Birthday

ఆర్. మగేష్

## దామలచెరువు

### జాన్ డేవిడ్ రాజ్ (రిటైర్డ్) & జ్ఞానశేకరి, డేవిడ్‌రాజ్

2 కొత్త గ్రామాలలో సువార్త అందించబడింది మరియు 8 గ్రామాలలో ఫాలోఅప్ జరిగింది. 2 కొత్త కుటుంబాలు పట్టూరులో చర్చి సేవకు హాజరవుతున్నారు. ప్రార్థన ద్వారా ఎస్తేర్ లావణ్య గర్భాశయంలోని తిత్తి మాయమైంది. కొత్తగా ప్రారంభించబడిన బైబిలు అధ్యయన గుంపుకు హాజరైన విశ్వాసులు దేవుని వాక్యాన్ని ఆసక్తిగా చదువుతున్నారు. యోబు ప్రసాద్ మరియు రామమూర్తి ప్రార్థన ద్వారా మద్యపానాన్ని విడిచిపెట్టారు.

దేవుడు తన మిషన్‌లో కొత్త వాలంటీర్ అయిన పాల్ మునిసామిని శక్తివంతంగా ఉపయోగించుకోవాలని. భార్య విశ్వాసాన్ని వ్యతిరేకిస్తున్న భర్త మరియు అతని ఇద్దరు కుమారులు జగనాథ్ పశ్చాత్తాపం కోసం. కంగులయ్య తన భార్యతో ప్రశాంతంగా జీవించాలని. నాగలక్ష్మి భర్త దేవరాజ్‌కు మద్యపానం నుంచి విముక్తి కొరకు. గర్భస్రావాలు జరిగిన శైలా, రాధ ఆదరణ కొరకుక. సువార్తను వ్యతిరేకించే గ్రామపెద్ద పశ్చాత్తాపం కోసం.

## నలమడ

### దినేష్ మారయ్య & మేరీ ముర్ము

5 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది మరియు 788 మందికి సువార్త విన్నారు. పరిచర్యలో పట్ల ఉత్సాహం చూపేందుకు నిర్వహించిన శిక్షణలో పాల్గొన్న 6 గురు యువ్వనస్తులు. 2 గ్రామాలలో ఉద్యోగార్థుల సమావేశం నిర్వహించారు. నల్లమడలో నిర్వహించిన ఉపవాస ప్రార్థనలో 15 మంది పాల్గొన్నారు. 7 గురు పెద్దలు చర్చిలో తమ నాయకత్వ పరిచర్యలో నమ్మకంగా ఉండేందుకు చర్చి పెద్దల శిక్షణా కార్యక్రమంలో శిక్షణ పొందారు.

పని నిమిత్తం బెంగళూరు వెళ్లిన లలిత కుమారుడు చందన ఇంటికి వచ్చేందుకు నిరాకరించాడు. చాలా ప్రార్థనల తర్వాత ఇంటికి వచ్చాడు. అతని తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని ప్రార్థించండి. విషం సేవించిన రామాపురం నాందేక్ కొరకు. లక్ష్మీ దేవి, హర్ష, గంగలోమ, నర్సిముడు, అంజినాయిలు, రాష్ణమ, నర్సిముడు, అమురుత శ్రీ, సింధుర్ఖూ, లోకేష్, విసును మరియు అన్నదీప రక్షణ కొరకు. మోసపోకుండా తన భూమిని మంచి ధరకు అమ్ముకునేలా జమ్మక్క కోసం. 5 సంవత్సరాల పాటు దుష్టశక్తితో బాధపడుతున్న మరియం విముక్తి పొందేందుకు




Happy Birthday
శ్రీమతి సుగంధి పుష్పం జెన్నీస్

# తమిళనాడు

## దక్షిణ మండలం

### పాల్ దయాసింగ్ & వసంత లావిస్

అంతెవనపల్లి చర్చి 14 వ చర్చి వార్షికోత్సవం ఘనంగా జరిగింది. అంశెట్టి ఫీల్డ్‌లో 150 మందికి సువార్త ప్రకటించాము. ఇమ్మాన్యుయేల్ ప్రమాదంలో రక్షించబడ్డాడు. 6 నెలల సుదీర్ఘ ప్రార్థన తర్వాత ఎస్తేర్ మరియు మణి చర్చి సేవకు హాజరవుతున్నారు. పెరియమలైలో యూత్ ట్రైనింగ్, చిల్డ్రన్ క్లాసులు, బైబిల్ స్టడీ విజయవంతంగా నిర్వహించబడ్డాయి. సువార్తను ఎంతో ఆసక్తిగా వినే వీరరాఘవన్, శరవణన్ మరియు రమేష్ కుటుంబాలను బట్టి.

భర్తను కోల్పోయిన రూతమ్మ ఓదార్పు కోసం. అంబిక కుటుంబం కోసం, వేటవలం ఫీల్డ్‌కు చెందిన కృష్ణన్, విక్రం, పాండియన్, నాగపన్, జానకి, సెల్వి, వైశాలి, రమేష్, ఇలంపిళ్లై ఫీల్డ్‌కి చెందిన శరవణన్, రాణి, మరియమ్మ, కార్తీ, దేవి, విద్యా, రమేష్ మరియు మోహన ప్రభువును విశ్వసించునట్లు. జువెనైల్ డయాబెటిక్ నుండి 3 సంవత్సరాల వయస్సు గల రజని, గుండె సమస్య నుండి వలియమ్మాళ్ మరియు విజయలక్ష్మి కి, కిడ్నీ సమస్య నుండి ఎస్తేరమ్మ, హిల్డా మరియు విక్టోరియా, ధారాభాయికి క్యాన్సర్ మరియు శాంతి డిప్రెషన్ మరియు భయం నుండి స్వస్థతల కొరకు.

# బైబిల్ అనువాదం

## వర్లీ బైబిల్ అనువాదం

### జి.అబ్రహాం & పి.హేమలత

మత్తయి సువార్త వర్లీ భాషలోకి అనువదించబడింది. 8000 పదాల వర్లీ భాషా నిఘంటువును తీసుకురావడానికి దేవుడు మాకు సహాయం చేశాడు. మరాఠీ లిపిని ఉపయోగించి వర్లీ భాష మాట్లాడే సీనియర్ వ్యక్తుల కోసం వర్లీ వయోజన అక్షరాస్యత కార్యక్రమం కోసం పుస్తకాలను ప్రచురించే పని ప్రారంభమైంది. సెప్టెంబర్ నెలలో, వారి శిక్షణా సెషన్‌లో భాగంగా కొత్త మిషనరీ రిక్రూట్‌లకు మానవ శాస్త్ర తరగతులను నిర్వహించడానికి ప్రభువు మాకు సహాయం చేశాడు.

కొత్త నిబంధనతో పాటు కీర్తనలు మరియు సామెతలు త్వరలో వర్లీ భాషలో తీసుకురావాలని. వర్లీ భాషలో పాటల పుస్తకాల పున:ముద్రణ కోసం. వర్లీ అనువాద పరిచర్యలో పాల్గొన్న స్వచ్ఛంద సేవకుల మంచి ఆరోగ్యం మరియు భద్రత కోసం.




రెవ.సునీల్ కుమార్ గారు 1984 మే 2వ తారీఖున క్రైస్తవ దంపతులైన డాక్టర్ రవికుమార్ – శ్రీమతి శకుంతల గార్లకు కర్ణాటక రాష్ట్ర రాయచూర్ జిల్లా గోరి బద్ గ్రామంలో జన్మించారు. ఆయనకు ఇద్దరు తమ్ముళ్లు కూడా ఉన్నారు. ఆయన చిన్ననాటి నుండి ఐపిఎస్ ఆఫీసర్ కావాలని కలలుగనేవారు. అయితే దేవునికి అతని పట్ల వేరే ప్రణాళికలు ఉన్నాయి. 12 తరగతిలో ఒక సబ్జెక్టులో ఫెయిల్ అవ్వటంతో అతని కలలన్నీ కల్లలైపోయాయి, దానితో అతను నిరాశ నిస్పృహలకు గురయ్యాడు.

జీవితంలోని పలు సవాళ్ళతో కూడిన ఆ పరిస్థితుల్లో అతని ఇంటికి ఇవాంజిలికల్ చర్చ్ ఆఫ్ ఇండియా (ఇసిఐ) బృందం వారు సందర్శించి, అతన్ని తమ పరిచర్యలో పాల్గొనమని ఆహ్వానించారు. ఆ పరిచర్యలో ఉండగానే ఆయన 1999లో యేసుక్రీస్తుని తన సొంత రక్షకునిగా అంగీకరించారు. ఆత్మల పట్ల భారంతో, ఆయన తన జీవితాన్ని సంపూర్ణకాల పరిచర్యకు సమర్పించుకున్నారు. స్నేహితుల సువార్తిక ప్రార్థన దళం (ఎఫ్ఎంపిబి) దివంగత మిషనరీ సహో. నారాయణ నాయక్ గారు ఎఫ్ఎంపిబి వారి పరిచర్య గురించి ఆయనకి తెలియజేసి, ఎఫ్ఎంపిబిలో స్థానిక సువార్తికునిగా చేరమని ప్రోత్సహించారు. 2006లో రెవ తిమ్మేష్ గారి ప్రోద్బలంతో ఆయన ఎఫ్ఎంపిబిలో చేరి, ఝాన్సీలో ఉన్న ఎన్ఐఎం నందు ఒక సంవత్సర కాలం శిక్షణను పూర్తి చేసుకున్నారు. ఆ తర్వాత మధ్యప్రదేశ్ రాష్ట్ర ఛిరియా ఫీల్డులో ఉన్న భిల్, బరేలా ప్రజా సమూహాల మధ్య తన పరిచర్యను ప్రారంభించారు. 2009లో ఆయన ధరణి ఫీల్డు కు పథనిర్దేశక మిషనరీగా వెళ్లి, అక్కడున్న కొరుక్ ప్రజా సమూహం మధ్య పరిచర్య చేశారు. 2013 నుండి 2021 వరకు ఆయన హుబ్లీ ప్రాంతంలో ఉన్న షిరాహట్టి ఫీల్డులో పరిచర్య చేశారు. 2021 నవంబర్ నుండి ఇప్పటి వరకు షిగ్గాం ఫీల్డు లో పరిచర్య చేస్తున్నారు.

రెవ. సునీల్ గారు 2010 మే 16వ తారీఖున సహోదరి సంగీత లాలు టేకం గారిని వివాహం చేసుకున్నారు. సంగీత గారు మహారాష్ట్రలోని కోలామి తెగకు చెందిన హైందవ నేపథ్యం గల శ్రీ లాలు టేకం – శ్రీమతి లంక భాయి టేకం దంపతులకు 1983 జూలై 6వ తారీఖున జన్మించారు. ఈ తెగకు చెందిన వీరి తండ్రిగారే అక్కడి మొట్టమొదటి విశ్వాసి. ఆమెకు ఇద్దరు సహోదరులు ఒక సహోదరి కూడా ఉన్నారు. ఎఫ్ఎంపిబి పథనిర్దేశక మిషనరీలైన శ్రీ. మాసిలామణి గారు, శ్రీ స్టాన్లీ చార్లెస్ గారి పరిచర్యలో ఈమె క్రీస్తుని తన సొంత రక్షకునిగా అంగీకరించారు. బి.టిహెచ్ విద్యను పూర్తి చేసుకున్న ఈమెను రెవ. మాసిలామణి గారు పరిచర్యకై ప్రోత్సహించారు మరియు యిర్మీయా 1:5 ద్వారా ఆమె కూడా తన పరిచర్యా పిలుపుని నిర్ధారించుకుని, 2009 లో ఎఫ్ఎంపిబిలో చేరారు, ఝాన్సీలో ఒక సంవత్సర శిక్షణను కూడా పూర్తి చేసుకున్నారు.

దేవుడు ఈ దంపతులను ఇద్దరు కుమార్తెలతో ఆశీర్వదించారు. 2011 ఏప్రిల్ 7వ తారీఖున జన్మించిన షారోన్ గ్లోరియా ఇప్పుడు 9వ తరగతి చదువుతోంది. 2014 ఫిబ్రవరి 24న జన్మించిన స్టాల్లిన ఇప్పుడు 6వ తరగతి చదువుతోంది. వీరిద్దరూ దోప్పావూ-ర్‌లో ఉన్న సంతోష విద్యాలయంలో విద్యాభ్యాసం చేస్తున్నారు. ప్రస్తుతం రెవ.సునిల్ కుమార్– సంగీత కుటుంబం హుబ్లీ ప్రాంత ప్రాదేశిక కార్యదర్శులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. 5 లక్షల మంది కన్నడ ప్రజా సమూహానికి క్రీస్తుని పరిచయం చేయాలన్నదే వీరి లక్ష్యం. ఈ కుటుంబాన్ని, వీరి పరిచర్యను మీ ప్రార్థనలలో జ్ఞాపకం చేసుకోగలరు.



**రెవ. అనిల్ కుమార్ & శ్రీమతి సంగీతా లాలు టేకం కుటుంబం**

# బిషప్ డాక్టర్ ఎజ్రా సర్గుణం గారికి ఎఫ్ఎంపిబి వారి తరుపున ఘన నివాళి



ద ఫాదర్ బిషప్ ఆఫ్ ది ఇవాంజెలికల్ చర్చ్ ఆఫ్ ఇండియా, బిషప్ డాక్టర్ ఎజ్రా సర్గుణం గారి పరిచర్య, జీవితాన్ని బట్టి ఆయన్ను కీర్తిస్తూ, గౌరవభివందనాలు తెలియజేస్తుంది స్నేహితుల సువార్తిక ప్రార్థన దళం. వీరు పథనిర్దేశక మిషనరీగా పరిచర్య చేసి, ఇఎస్ఐ స్థాపకులు అయ్యారు. వీరి సంపూర్ణ జీవితం మరియు పరిచర్యలు సంఘానికి, దేవుని పరిచర్యకు విస్తార ఆశీర్వాద కారకమయ్యాయి.

బిషప్ ఎజ్రా సర్గుణం గారు దైవ రాజ్య విస్తరణ సంఘ నాలుగు గోడల మధ్య మాత్రమే కాక భారతదేశంలో సువార్త అందని సుదూర ప్రాంతాలకు విస్తరించాలన్న లోతైన హృదయాభిలాష కలిగి ఉండేవారు. అంతమాత్రమే కాక ఆయన అనేక సంఘాలకు, మిషను నాయకులకూ ఈనాటికీ మాదిరిగా నిలిచి ఉన్నారు.

స్నేహితుల సౌవార్తిక ప్రార్థన దళం వారు వీరి భాగస్వామ్యంతో చేసిన సువార్త పరిచర్యలో ధృఢ అనుబంధాన్ని కలిగి ఉండి, వారి భాగస్వామ్యాన్ని ఎంతో లోతుగా రుచి చూసి ఉన్నారు. వీరు మన మిషను ఫీల్డ్‌ల లో చేసిన నిశ్చలమైన సహాయ సహకారాలను బట్టి ఎన్నటెన్నటికీ కృతజ్ఞులమై ఉంటాం. అంతేకాదు, ఇఎస్ఐతో గల నిర్మాణాత్మక భాగస్వామ్య స్నేహాలను బట్టి ఎల్లప్పుడూ సంతోషిస్తూ ఉంటాం.

వీరి కుటుంబం, సంఘం, సంఘ నాయకులు, విశ్వాసుల గురించి అనేకులు చేస్తున్న ప్రార్థనకు ఎఫ్ఎంపిబి కూడా తన సంఘీభావాన్ని తెలియజేస్తూ ఉంది.

దేవునికే ఎల్లప్పుడూ, ఎల్లవేళలా మహిమా ప్రభావాలు కలుగును గాక! ఆమెన్.

– **రెవ.ఎస్ జాన్ బెర్లిన్,** ప్రధాన కార్యదర్శి ఎఫ్ఎంపిబి

# FINANCE DEPARTMENT




**FMPB Bank Account details for sending the offering through online transaction**

A/c Name: **FRIENDS MISSIONARY PRAYER BAND**

**ICICI** - A/c No. 602701216912 - IFS Code ICIC0006027 - Branch: Anna Nagar

**ICICI Bank UPI ID: fmpb01@icici**

**SBI** - A/c No. 10402752621 - IFS Code SBIN0000987 - Branch: Ambattur

**Indian Bank** - A/c No. 406157474 - IFS Code IDIB000A599 - Branch: Vijayalakshmipuram, Ambattur

Kindly contact us: **finance@fmpb.org, WhatsApp: 7904648270**

## BARCODE

**facilities to send your offertory**

**Kindly avail the BARCODE facility also to send your offertory to the ministries of FMPB.**


***Published by:*** S. John Berlin on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. John Berlin***